సంపుటం 12 సంచిక 17

స్థావితం 1925 రిజిష్టర్డు H నం. 46

గోలకొండపత్రిక

18 — 1 — 1959 హైదరాబాద్ ఆదివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

6 పేజీలు

10 నయాపైసలు

బొగ్గునుండి మంచిఎరువు ఉత్పత్తి

జాబ్లపూర్, జనవరి 17: జిల్లాలోని కేంద్రీ ఫ్యూయల్ పరిశోధనా సంస్థ బొగ్గునుండి నత్రజనిత ఎరువును రూపొందించినట్లు నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చింది. తక్కువరకం బొగ్గుకూడా యీరకం ఎరువు తయారీకిఉపయోగపడుతుందట. ముడిపదార్థాలుగా బొగ్గుగాక గాలి,అమ్మోనియం కావాలి. నత్రజని శాతం ఎంత కావాలో అంతే ఉండేటట్లు ఎరువును తయారు చేసుకోవచ్చునట. వరిపొలాలకు యీ ఎరువు చాలా ఉపయోగపడుతుందని తెలుస్తున్నది. ఈఎరువు ఒక పంటతోనే హరించిపోక తరువాత పంటలకు కూడా తోడ్పడుతుందట.

విజయవాడ రిక్షాలసమ్మె విరమణ

విజయవాడ, జనవరి 17: విజయవాడలో 88 రోజులుగా సాగుతున్న రిక్షాడ్రైవర్ల సమ్మె రేపు విరమించబడుతుంది. గత నెల 15వ తేదినుండీ రిక్షాఅద్దెను రూపాయిన్నరనుండి రూపాయికి తగ్గించాలని కోరుతూ రిక్షాడ్రైవర్లు సమ్మెచేస్తూవచ్చారు. ఇప్పుడు రిక్షా యజమానులు, డ్రైవర్ల సంఘాలమధ్య సమ్మె విరమణకు జరిగిన ఒప్పందంలో ఐదుగురు ప్రముఖపౌరులతో ఏర్పాటు చేయబడిన కమిటీ జనవరి 22 వ తేదీలోగా నిర్దేశించిన రేటును ఉభయులూ కట్టుబడి ఉండాలని అంగీకరించబడింది. జనవరి 14వ తేదినే కొన్ని రిక్షాలు నడపడంపై సమ్మెదార్లు చెయ్యిచేసుకోగా కొన్ని కలతలు ఏర్పడినవి. ఇది మినహా సమ్మెప్రశాంతంగా జరిగింది.

ఐసెన్‌హోవర్‌తో రష్యా ఉపప్రధాని మికొయాన్ సమావేశం

జమ్మూ-కాశ్మీర్‌లో సహకార సేద్యం

త్వరలో లక్షన్నర ఎకరాలకు తేవడానికి ప్రభుత్వ సంకల్పం

జమ్మూ, జన 17

జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం తన భవిష్యత్ వ్యవసాయ విధానానికి సమష్టి సహకార వ్యవసాయాన్ని ధ్యేయంగా తీసుకొన నిర్ణయించినది. ఈ విధానాన్ని అమలు పరచుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఆదేశాల జారీ చేసినది కూడా.

నాగపూర్ లో జరిగిన 64 వ కాంగ్రెస్ మహాసభలో కాంగ్రెస్ తన వ్యవసాయ విధాన లక్ష్యంగా సమష్టి సహకార వ్యవసాయాన్ని స్వీకరించ నిర్ణయించిన విషయం ప్రతిపాఠకులు ఎరుగుదురు. జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం ఇందుకు అనుగుణంగా నిర్ణయాన్ని తీసుకొనుటకుగాను ప్రధాని బక్షీ గులాంమహమ్మదు అధ్యక్షతన ఉన్నతస్థాయిసమావేశాన్ని జరిపినది. దీనిలో రాష్ట్ర మంత్రులు సహకార రెవెన్యూ ఆర్థిక ప్లానింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు- పూర్తి దేశంలో కాశ్మీర్ రాష్ట్రం భూసంస్కరణలలో తొలి నుండి అగ్రగామిగా ఉంటూ వస్తున్నది. నష్ట పరిహారం ఇవ్వకుండా నే జాగీర్దారీల రద్దు చేసినది. నిర్బంధ ధాన్యసేకరణ విధానాన్ని మాన్పివేసినది. సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించ సమకట్టినది- భూములు లేని వారికి ప్రభుత్వ భూములు ఇవ్వబడుచున్నవి- ఈ రాష్ట్రములో సమీప భవిష్యత్తులో 150 వేల ఎకరాలు సహకార వ్యవసాయం క్రిందికి తేవచ్చునని భావింపబడుచున్నది.

జంటనగరాలలోని ప్రభుత్వోద్యోగులకు ఇవ్వబడుచున్న అదనపు కరువుభత్యం రు.6 హైద్రాబాదు జిల్లాలోర్డు ఉద్యోగులకు జనవరి మొదటి తేదీనుండి వర్తింప చేయుటకు నిర్ణయించినది-

గజపతినగరం, నంద్యాల ఉపఎన్నికలు

రెండుచోట్లా ముఖాముఖి పోటీలు

హైదరాబాద్, జనవరి 16

కర్నూలు జిల్లా నంద్యాల నియోజక వర్గంలో శ్రీజి.వెంకటరెడ్డి (కాం), శ్రీ పి. మునిరెడ్డి (స్వ) మధ్యపోటీ జరుగుతుంది. మిగిలిన అభ్యర్థులు నలుగురూపోటీనుండి ఉపసంహరించుకొన్నారు.

శ్రీ జి. రామిరెడ్డి [సోషలిస్టు] అస్తమయంవలన యీ ఉపఎన్నిక అవసరమైనది.

శ్రీమతి కుసుం గజపతిరాజు[సోషలిస్టు] రాజీనామావలన ఖాళీ అయిన స్థానానికి గజపతి నగరం నియోజక వర్గంనుండి జరిగే ఉపఎన్నికల శ్రీ సి. సింహాద్రి అప్పలనాయుడు [కాం], శ్రీ జి. సన్యాసినాయుడు [స్వ] మధ్య పోటీజరుగుతుంది. నామినేషన్లుదాఖలు చేసిన మిగిలిన ముగ్గురు అభ్యర్థులూ పోటీనుండి ఉపసంహరించుకొన్నారు.

.....

కాశ్మీర్ కాలువ నీటి సమస్యలు

బాగ్దాద్ కూటమి రాజ్యాల సమావేశంలో చర్చకు తేబడవు

కరాచి. జన 17

ఈనెల 26న ఇక్కడ జరుగబోయే బగ్దాద్ కూటమి రాజ్యాల సమావేశములో పాకిస్తాన్ కాశ్మీర్ మరియు కాలువనీటి వివాద సమస్యను చర్చకు తేబోదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. పాకిస్తాన్ తొలుత ఈ రెండు వివాదాంశాల చర్చకు తేదలచినదని గాని బ్రిటన్ అమెరికాలు ఈ అంశాల చర్చకుపెట్టడానికి తమ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశాయట. ఐతే టర్కీ ఇరాన్‌లు మాత్రం వీనిని చర్చకుతేవడంపై తమ అభ్యంతరాన్ని తెలుపలేదు.

వైట్‌హౌస్‌లో రెండు గంటల పాటు చర్చలు

"ఒకరి అభిప్రాయాల నొకరు గ్రహించడం ఉపయోగకరమని ముగింపుకు వచ్చాం"

నిర్దిష్టంగా ఎట్టి ప్రతిపాదనలు జరగలేదట

వాషింగ్టన్, జనవరి 17

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు వైట్‌హౌస్‌లో సోవియట్ ఉప ప్రధాని మికొయాన్‌ను కలుసుకొని 105 నిముషాలపాటు చర్చలు జరిపారు.

1955లో జరిగిన జెనీవా సమావేశానంతరం ఐసెన్ హోవర్ అట్టి ఉన్నత సోవియట్ అధికారిని కలుసుకోవడం యిదే ప్రథమం. అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్‌కూడ ఆ సమావేశంలో పాల్గొన్నారు.

చర్చల అనంతరం మికొయాన్ విలేఖరులతో మాట్లాడుతూ "ఒకరి అభిప్రాయాల్ని ఒకరు తెలుసుకోవడం ఉపయోగకరమని మేమంతా ముగింపుకు వచ్చాం" అన్నారు.

ఐసెన్‌హోవర్‌ను కలుసుకోవడంతో రెండు వారాల అమెరికా పర్యటనను మికొయాన్ పూర్తి చేసుకొన్నారు. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం అప్పటి విదేశాంగ మంత్రి మాలటావ్ తరువాత వైట్‌హౌస్‌కు వెళ్ళిన సోవియట్ ఉన్నతాధికారి మికొయాన్ మాత్రమే.

మికోయన్ వెంట సోవియట్ రాయబారి మెన్షికోవ్, తన దుభాసీ ఓలెగ్ ఉన్నారు. అతడు వైట్‌హౌస్‌కు రాగానే స్టాఫ్ కార్యదర్శి అండీగుడ్ పాస్టర్ స్వాగతమిచ్చారు.

అక్కడ వేచిఉన్న విలేఖరులమధ్య నుండి వేగంగా ప్రెసిడెంట్ ఆఫీసు గదివైపు మికొయాన్ నడచివెళ్ళారు. విలేఖరులవైపు తిరిగి టోపీ ఊపుతూ నవ్వారు. కాని చర్చలకుముందు ఏమీ చెప్పలేదు.

వైట్ హౌస్ ఆవరణలో ఐసెన్‌హోవర్‌తో బాటు విదేశాంగ మంత్రి డల్లెస్, విదేశాంగశాఖ ఐరోపా వ్యవహారాల ఉప మంత్రి లివింగ్‌స్టన్ మర్చంట్, మాస్కోలోని అమెరికా రాయబారి థాంప్సన్ ఉన్నారు.

రష్యా ప్రతినిధులు యిద్దరు, అమెరికా ప్రతినిధులు నల్గురు - మొత్తం ఆరుగురు- యీసమావేశంలో పాల్గొన్నారు. జర్మనీ సమస్యపైగాని యితర తూర్పు- పశ్చిమ రాజ్యాలకు సంబంధించిన సమస్యలపైగాని ఎవరూ నిర్దిష్టంగా ఎట్టి ప్రతిపాదనా చేయలేదని, అయితే బెర్లిన్ సమస్య, జర్మనీ లీనీకరణ మున్నగు అనేక సమస్యలపై ఒకరి అభిప్రాయాల నొకరు తెలుసుకోడానికి చర్చలు జరిగినవనీ తెలుస్తున్నది.

పచ్చిమిరపకాయ రుచి చూచిన టిటో

హైదరాబాద్, జనవరి 17

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, శ్రీమతి టిటో వారి బృందంలోని మరికొందరు సభ్యులు నేటి మధ్యాహ్నము ముఖ్యమంత్రి యింట భోజనం చేస్తూ పచ్చి మిరపకాయల రుచి చూశారు.

ఆభోజన సందర్భంగా ఏర్పాటయిన అన్ని వంటకాలనూ టిటోదంపతులు రుచిచూశారు. అక్కడ పచ్చిమిరపకాయలు ఉండటం చూసి ఆదేమిటో అని రుచి చూశారు. అవి చాలా కారంగా ఉండటంవలన కొన్ని తీపి పదార్థాలు తిని తరువాత తమాయించుకొన్నారు. హైద్రాబాద్ నగరంలోని తమ పర్యటనా విశేషాలతో బాటు పచ్చిమిరపకాయల్ని కూడ జ్ఞాపకముంచుకొంటారు! మరి వారి దేశంలో పచ్చిమిరపకాయలే ఉండవు.

విజయవాడలో రిక్షావారిపై లాఠీఛార్జి

144 సెక్షన్‌ను ధిక్కరించి పోలీసులపై రాళ్లురువ్విన ఫలితంగా

విజయవాడ, జనవరి 16

సమ్మె చేస్తున్న రిక్షాడ్రైవర్లు, వారిని బలవరిచేవారు సుమారు 500 మందిచేరి రాళ్ళు రువ్వుతుండగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జిజరిపి బాష్పవాయు ప్రయోగం చేయవలసి వచ్చింది. రాళ్ళవలన ముగ్గురు కానిస్టేబిల్స్‌కు గాయాలు తగిలినవి, పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు.

సమ్మెదార్లు 144 సెక్షన్‌ను ధిక్కరించి పోలీసులపై రాళ్ళు రువ్వడంతో యీ కలతలు ప్రారంభమైనవి. పరిస్థితి యిప్పుడు అదుపులోకి వచ్చింది.

సమ్మె సందర్భంలో యింతవరకు పోలీసులు విజయవాడ మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు శ్రీ టి. వెంకటేశ్వరరావు [కమ్యూ]తో సహా 20 మందిని అరెస్టుచేశారు.

.....

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

హైదరాబాద్, జనవరి 17

గతడిసెంబర్ 20వ తేదిన వాయిదా పడిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ వచ్చే సమావేశం ఫిబ్రవరి 16 వ తేదీ సోమవారం సాయింత్రం 4 గంటలకు ప్రారంభమౌతుంది.

"ఒకరి అభిప్రాయాల నొకరు గ్రహించడం ఉపయోగకరమని ముగింపుకు వచ్చాం"

నిర్దిష్టంగా ఎట్టి ప్రతిపాదనలు జరగలేదట

బాలల చలనచిత్రాల్ని విరివిగా నిర్మించాలి

వారి శీలం, అభివృద్ధి పంచవర్ష ప్రణాళికలకంటె ముఖ్యమని శ్రీ మాలి అభిప్రాయం

మద్రాసు, జనవరి 17

కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీమాలి నిన్న యిక్కడ పిల్లల ఫిల్ము సొసయిటీవారు నిర్మించిన రెండు ఫిల్ముల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ పిల్లల ఫిల్ము ల్ని ఎక్కువ సంఖ్యలో ముందు హిందీలో తీసి తరువాత ప్రాంతీయ భాషలలోనికి డబ్బింగ్ చేయాలన్నారు.

నేడు దేశంలో అభివృద్ధి ప్రణాళికలకంటె పిల్లల శీలాన్ని అభివృద్ధి పరచి వారు ఉత్తమ పౌరులుగా తయారయేటట్లు చూడటం అవసరమని ఆయనన్నారు. దీనికి ఫిల్ముల్ని వినియోగించుకోవాలి. మామూలు ఫిల్ములు పిల్లల మనస్సుపై చెడుప్రభావాన్ని వేస్తాయి. అందుకే డా॥ కేస్కార్ ఫిల్ముసొసయిటీని ఏర్పాటు చేశారు.

కాంగ్రెసు నాయకుల రెండవ 'పదయాత్రి'

జన 30నుండి ఫిబ్రి 4 వరకు

న్యూఢిల్లీ, జనవరి 17

కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ శాకర్‌మల్ జైన్ జనవరి 30 నుండి కాంగ్రెసు వారుల పదయాత్రకు ఆరురోజుల కార్యక్రమాన్ని నేడు ప్రకటించారు.

ఎ.ఐ.సి.సి.ఉపసంఘం సిఫార్సుచేసిన విధంగా వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయడానికి తగు ప్రచారాన్ని చేపే నిమిత్తం యీ పదయాత్రి ఉద్దేశించబడింది.

శ్రీ జైన్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు పంపిన ఒకసర్క్యులర్‌లో పార్లమెంట్, శాసనసభ, మునిసిపల్ కార్పొరేషన్‌లోని ప్రతి కాంగ్రెసు సభ్యుడికీ, ఎ.ఐ.సి.సి. సభ్యులు, పి.సి.సి. ప్రతినిధులు తదితర ఎన్నుకోబడిన కార్యకర్తలకు యీ సందర్భంలో ఒక మండలాన్ని పి.సి.సి. కార్యవర్గం కేటాయించాలని కోరారు.

"సహాయకులు" అనబడే కాంగ్రెస్ వారులు కాలినడకలో వర్యటిస్తూ ఆసమయంలో స్థానిక ప్రజలతో కలసి జీవించాలి. ఫిబ్రవరి 4 వ తేదీతో పూర్తయే యీ పదయాత్రలో మంచి విత్తనాలు, కంపోస్టు ఎరువు తయారీ మైనర్ ఇరిగేషన్ పనులు, మంచి నేద్యపు పద్ధతులు చిన్నమొత్తాల పొదుపు గురించి ప్రచారం చేయబడుతుంది.

.....

దళిత జాతీయసంఘ కార్యకర్తల సమావేశము నేటి మధ్యాహ్నం 12 గంటలకు రాంతోటిలోని తిలక్ మెమోరియల్ హాలులోజరుగుతుంది.

టిటో ప్రభృతుల మద్రాస్ ప్రయాణం

బెగంపేటలో ఘనమైన వీడ్కోలు

హైదరాబాదు, జనవరి 17

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఆయన బృందం నేటి మధ్యాహ్నం 3-45 గంటలకు విమానంలో మద్రాసుకు బయలుదేరి వెళ్ళిపోయారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, హైదరాబాద్, సికిందరాబాద్ మేయర్లు, మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, ఐ-జి-పి శ్రీ నంబియార్, నగర పోలీసు కమిషనర్ శ్రీ విజయరంగం నాయుడు, శాసనసభ్యులు తదితర అధికార అనధికార ప్రముఖులు వేలువురు బెగంపేటలో వీడ్కోలిచ్చిన వారిలో ఉన్నారు.

విమానం ఎక్కేముందున మార్షల్ టిటో గూర్ఖారైఫిల్స్ దళం సమర్పించిన వందనాన్ని స్వీకరించారు.

టిటో దంపతులు గవర్నర్ సచార్‌తో విమానం బయలుదేరడానికి 15 నిముషాలముందు బేగంపేట విమానాశ్రయానికి రాగానే ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ స్వాగతమిచ్చి మంత్రులు శ్రీ కె. వి. రంగారెడ్డి, మెహిదీనవాజ్‌జంగ్, స్పీకర్ కాళేశ్వరరావు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, ఉభయ నగరాల మేయర్లు, తదితర ప్రముఖుల్ని పరిచయం చేశారు.

ఆ తరువాత మేజర్ హరికా నిర్వహించిన సైనిక వందనాన్ని స్వీకరించారు. బ్యాండ్ యుగోస్లావియా, భారత జాతీయ గీతాలను ఆలాపించినది.

టిటో విమానం ఎక్కబోతూ గవర్నర్, శ్రీమతి లలితా సచార్, ముఖ్య మంత్రి, శ్రీమతి నీలంనాగరత్నమ్మ, పాయ్, నంబియార్, శివకుమార్ లాల్‌లతో కరచాలనం చేశారు.

టిటో హైద్రాబాద్‌లో ఉండగా తీసిన ఫొటోలను ముఖ్యమంత్రిటిటోకు బహూకరించారు. విమానం ఎక్కి అక్కడ చేరిన జనసమూహ హర్షధ్వానాలు చేతిని ఊపుతూ టిటో ప్రత్యుత్తరం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో తయారయిన అనేకవస్తువులను టిటోదంపతులకుబహూకరించినది. అందులో చేతితో వడికిన శాలువలు ఐదు, బిద్రి కూజా, ప్రింటు బెడ్ షీట్లు, వెండి నగిషీ పాత్రలు, నిర్మల్ వస్తువులు ఉన్నవి. శ్రీమతి టిటోకు చేనేత చీర బహూకరించబడింది.

కొంతకాలం యుగోస్లావియాలో గడిపిన రాష్ట్రంలోని ప్రముఖ కళాకారుడు బుద్ధునితల్లి "మాయ" బొమ్మను నేటిఉదయంరాజభవనంలో మార్షల్ టిటోకు బహూకరించారు.

యుగోస్లావియా అధ్యక్షుడు గవర్నర్‌కు ముఖ్యమంత్రికి కొన్ని మమతులిచ్చారు. శ్రీమతి నీలం నాగరత్నమ్మా సంజీవరెడ్డికి ఒక బొమ్మ, వారికార్లడ్రైవర్లకు రెండు చేతి గడియారాలను టిటో దంపతులిచ్చారు.

మద్రాసుకు టిటోరాక

మద్రాసు, జనవరి 17: మార్షల్ టిటోబృందం హైద్రాబాద్ నుండి విమానంలో నేటి సాయింత్రంయిక్కడికి చేరుకొన్నది.

ముఖ్యమంత్రికామరాజ్ నాడార్ స్థానిక స్వపరిపాలనామంత్రిశ్రీమతి రౌద్రిమ్మాళ్ సైమన్,తదితర రాష్ట్ర అధికారులు స్వాగతమిచ్చారు. టిటో ప్రభృతులు కారులో రాజభవన్‌కు వెళ్ళారు.

నెటిరాత్రి టిటోబృందం ప్రత్యేక రైలులో మధురై, తిరుచునాపల్లిసందర్శనకు బయలుదేరింది.

దేశ క్షేమంగోరి గ్రూపుల్ని వర్జించాలి

రాజస్థాన్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ విజ్ఞప్తి

జైపూర్, జనవరి 17

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడిక్కడ రాజస్థాన్ విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తూ జాతి సంక్షేమానికై స్వల్పమైన గ్రూపు తత్వాల్ని వర్జించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. లోపాల్ని నివారించి ప్రతిపౌరుడూ పూర్తిగా అభివృద్ధి చెందడానికి అవకాశమిచ్చే ప్రవర్తనను పెంపొందించుకోడానికి గొప్ప ఆదర్శాలను అమలుజరపాలని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

మన పరిపాలనా, వ్యాపార నిర్వహణకు, ప్రజా జీవితంలో పనిచేయడానికి స్వార్థరహితులైన అవినీతిపాల్పడని నిజాయితీ పరులెందరో దేశానికి అవసరమని ఆయనన్నారు. విద్యార్థులు యీ మహదాశయ సాధనకై కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

కళాశాలలో ఉండగా విద్యార్థులు చదువుపైనే దృష్టిని కేంద్రీకరించాలని ఉపరాష్ట్రపతి అన్నారు. దారిద్ర్యం, నిరుద్యోగం, ఆకలి, వ్యాధులతోపోరాటం జరపగల విద్యావంతులు, శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు యిప్పుడు అవసరమని ఆయనన్నారు.

అంతర్గతంగా క్రమశిక్షణ లేకపోవడమే నేటి యిబ్బందులన్నిటికీ కారణమని ఆయనన్నారు. ఈ విధంగా మనస్థాయి పడిపోతే ప్రపంచంలోని వివిధ దేశాలతో పోటీ పడలేమని ఆయనన్నారు. విద్యార్థుల రౌడీజం, హింసాత్మక చర్యల్ని గురించి తరచు పత్రికలలో చదువుతున్నామనీ, యీ పరిస్థితి శోచనీయమనీ ఆయనన్నారు.

(పి-టి-ఐ)

బట్టల మిల్లుల్లో ఆటోమేటిక్ మగ్గాలు

ఏర్పాటు చేసుకోడానికి భారత ప్రభుత్వ అనుమతి

బొంబాయి, జనవరి 17

బట్టల మిల్లులలో ప్రస్తుతం ఉన్న మామూలు మగ్గాలస్థానే ఆటోమేటిక్ మగ్గాల్ని ఏర్పాటు చేసుకోడానికి భారత ప్రభుత్వం అనుమతియిస్తుందని అధికారికంగా ప్రకటించబడింది.

ఒకో యూనిట్‌కు 48 కు తక్కువ కాకుండా 144 కు ఎక్కువ కాకుండా మగ్గాలు కేటాయించబడుతాయి. భారత కార్మిక మహాసభ సిఫార్సులలో ఉన్న సూత్రాలకులోబడి యీమగ్గాలు మంజూరు చేయబడుతాయి.

అగ్నిప్రమాదంలో రెండు గోదాముల దగ్ధం

రైగాన్, జనవరి 17

2000 మణుగులకు పైగా జనపనార ఉన్న రెండు గోదాములు గత రాత్రి పూర్తిగా కాలిపోయినవి. ఈ అగ్నిప్రమాదానికి కారణం తెలియడంలేదు.

...—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం జనవరి 31వ తేదీ సాయంత్రం 3 గంటలకు గాంధీ భవనంలో జరుగుతుంది.

మా అభిమానులు, పోషకుల కోరికపై

తగ్గింపు అమ్మకమును 25-1-59 వరకు పొడిగించనైనది.

తగ్గింపు నూటికి 6¼ మొదలు 37½ వరకు

పట్టుచీరెలు, చేనేత నూలు చీరెలు
ప్రింటు సిల్కు ప్రింటు కాటన్ చీరెలు
ప్రింటులాన్, వులన్ సూటింగులు
వగైరాపైన తగ్గింపు ఇవ్వబడును.
ఈ సదవకాశమును త్వరపడి వినియోగించుకోండి.

బి. వెంకయ్య
(బెజుగం వెంకయ్య)
కింగ్స్‌వే, సికిందరాబాద్. ఫోన్: 6848.
Laxmi & Co.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్.
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు
గొప్ప నృత్యప్రదర్శనము
నేడే (18-1-59) సాయింత్రం 6-30 గం॥ జరుపబడును.
భరతనాట్యము మరియు ఇతర నృత్యములు. } కమలాలక్ష్మణ్ & పార్టీ (మద్రాసు)
ప్రవేశరుసుం: రు. 10. 5, 3, 1.
పృథ్వీథియేటర్స్ వారిచే 1959 జనవరి 20 నుండి 25 తేదీవరకు డ్రామాలు నిర్వహించబడును. టికెట్లు ఎగ్జిబిషన్ థియేటర్ (ఫోన్: 5625) హైదరాబాద్. నాట్య సంఘం [ఫోన్: 6284] సికింద్రాబాద్‌నందు లభించును.

దేశ వ్యాప్తంగా పాఠశాల హెల్తు సర్వీసు

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రారంభించాలని కేంద్ర ఆరోగ్య సలహాసంఘ నిర్ణయం

షిల్లాంగ్, జన 17

తృతీయ పంచవర్షప్రణాళికా కాలంలో దేశ వ్యాప్తంగా పాఠశాల ఆరోగ్య సర్వీసును ప్రారంభించాలని ఆరోగ్య కేంద్ర కౌన్సిల్ నిర్ణయించినది.

కౌన్సిల్ మూడు రోజుల సమావేశాలు నేటితో ముగిసినవి. 10 రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు, తదితర మంత్రులు పాల్గొన్న యీ సమావేశానికి కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ అధ్యక్షత వహించారు.

కుటుంబ నియంత్రణకు జరుగుతున్న ప్రయత్నాలను కౌన్సిల్ అభినందించినది. మలేరియా, ఉయ వ్యాధుల నిరోధానికి జరుగుతున్న పనికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోజరిగే పనికి సంతృప్తి ప్రకటించబడింది కలరా, మశూచి వ్యాధుల నిరోధానికి యింకా గట్టి చర్యల్ని గైకొనాలని కౌన్సిల్ నిర్ణయించినది. నీటి సరఫరా, ఆరోగ్య సౌకర్యాల్ని అభివృద్ధి పరచాలనీ, సుఖ వ్యాధుల నిరోధ కార్యక్రమానికి ప్రాధాన్యం యివ్వాలనీ కౌన్సిల్ నిర్ణయించినది. అర్హత లేనివారు ఏ వైద్య విధానానికీ ప్రాక్టీసు చేయకుండా నిరోధించాలని కౌన్సిల్ స్పష్ట పరిచింది. ఈ విషయమై శాసనాన్ని తేవడానికి ఒక ముసాయిదా బిల్లును కేంద్ర ప్రభుత్వం త్వరలో వివిధ రాష్ట్రాలకు పంపిస్తుంది.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్.
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘంవారు సమర్పించు నాటకములు
నటుడు, దర్శకుడు & నిర్మాత.
పృథ్వీరాజ్ కపూర్ చే
హైదరాబాద్‌లో ప్రతిరోజు సా॥ 9-0 గం॥
పఠాన్ .. మంగళవారం 20-1-59
కిసాన్ .. బుధవారం 21-1-59
పైసా .. గురువారం 22-1-59
దీవార్ .. శుక్రవారం 23-1-59
ఆహుతి .. శనివారం 24-1-59
? ఆదివారం 25-1-59
ప్రతిరోజు ప్రవేశ రుసుము:- రు. 10/. 5/. 3/. 2/. & 1.
టికెట్లు లభించు ప్రదేశములు:
ఎగ్జిబిషన్ థియేటర్ ఫోన్: 5625)
నాట్యసంఘం, సికింద్రాబాద్: (ఫోన్: 6284)

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్.
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు
గొప్ప నృత్యప్రదర్శనము
నేడే (18-1-59) సాయింత్రం 6-30 గం॥ జరుపబడును.
భరతనాట్యము మరియు ఇతర నృత్యములు. } కమలాలక్ష్మణ్ & పార్టీ (మద్రాసు)
ప్రవేశరుసుం: రు. 10. 5, 3, 1.
పృథ్వీథియేటర్స్ వారిచే 1959 జనవరి 20 నుండి 25 తేదీవరకు డ్రామాలు నిర్వహించబడును. టికెట్లు ఎగ్జిబిషన్ థియేటర్ (ఫోన్: 5625) హైదరాబాద్. నాట్య సంఘం [ఫోన్: 6284] సికింద్రాబాద్‌నందు లభించును.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్.
శుభకర ప్రదర్శనం బహుమతి ప్రదానోత్సవం మంగళవారం సాయంత్రం 6 గంటలకు జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి శ్రీ నగేశ్ బహుమతి ప్రదానం చేస్తారు.
శాఖ ప్రదర్శనం: పురానాపూల్, అంబర్‌పేట, బేగంబజార్, బన్సీలాల్ పేట, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 19, 20 తేదీలలోనూ, గోల్కొండ మరియు ముషీరాబాద్, అజమాబాద్, సనత్‌నగర్ కార్మిక సంక్షేమ కేంద్రాలలో 21, 22 తేదీలలోనూ జరుగును.
రేపు స్త్రీలరోజు

పశువులశస్త్ర వైద్యంలో ఆధునిక శిక్షణ

అమెరికాకు మద్రాసు పశువైద్యుల ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 17

ఒకఆవు ఎండుగడ్డితింటూ ఉన్నది. ఆ గడ్డిలో ఒక గుండుసూది ఉన్నది. ఆ ఆవు గడ్డితోపాటు సూదిని కూడా మ్రింగివేసింది. ఆసూది పోయి ఆవు గుండెలో పొడుచుకొని దానికి రంధ్రం పడింది. ఈ రంధ్రాన్ని పూడ్చటం ఎట్లా? ఇదొక చిక్కు సమస్య అయింది. పశువుల గుండె ఆపరేషన్ల (శస్త్ర చికిత్స) గురించిన తాజా పద్ధతులు ఈ పశువైద్యులకి తెలియవు- ఆవు పొట్టలోపల ఆపరేషన్ చెయ్యడానికి కావలసిన శస్త్రపరికరాలుకూడా లేవు.

ఇటువంటి ఆపరేషన్లు అమెరికాలో జయప్రదంగా జరుగుతున్నవి. ఈ విషయం తెలిసిన మద్రాసు రాష్ట్రపు పశువైద్యులొకరు పశువుల గుండె ఆపరేషన్ల విషయంలో ఆధునిక పద్ధతులు తెలుసుకుని రావటానికి ఈనెలఐయిలు దేరి అమెరికా వెళ్ళారు. ఆయన మద్రాసు వెటర్నరీ కాలేజీకి చెందిన ఎఫ్-డి- విల్సన్.

"మా వద్దకు చికిత్సకు కొనిరాబడే పశువులలో కనీసం 10 శాతమైనా గుండె జబ్బులకు ఆపరేషన్ అవసరమైనవి. కాని వాటి విషయంలో ఏమి చేయాలో మాకు తెలియదు. ఎండుగడ్డిలో చిక్కుకొని ఉండే సూదులవల్ల పశువులకు ఇటువంటి ప్రమాదాలు జరుగుతుంటవి. ఒక్కొక్కప్పుడు కామధేనువు లనదగిన మంచిపాడి ఆవులు సైతం ఇటువంటి ప్రమాదానికి గురై పనికిరాకుండా పోతుంటవి" అన్నారు శ్రీ విల్సన్.

సూదులు గ్రుచ్చుకొన్న గుండెకు ఆగాయం మాన్పే పద్ధతులు తెలుసుకొనటానికి శ్రీ విల్సన్ అమెరికాలో గల ప్రముఖ పశువైద్య సంస్థలు సందర్శిస్తారు.

శ్రీ విల్సన్‌తోపాటు ఇంకా నలుగురు పశువైద్యులుకూడా అమెరికా వెళ్ళుతున్నారు. వీరంతా పశుశరీర శాస్త్రం, హిస్టాలజీ (తిశుశాస్త్రం) పాతాలజి, రోగనిర్ణయ పద్ధతుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకొంటారు.

వీరిలో మైసూరు పశువైద్య కళాశాల (బెంగుళూరు)కు చెందిన శ్రీ కె-త్రివిక్రమరావు, పశుతిశు శాస్త్రంలో ఆధునిక పద్ధతులను పరిశీలిస్తారు.

వీరి ఈపర్యటనను అమెరికా సాంకేతిక సహకార సంస్థ తలపెట్టింది. భారతదేశంలో వ్యావసాయ, పశువైద్య కళాశాలలో బోధనా పద్ధతులను పటిష్టం చేయటానికి ఇది ఉద్దేశించబడింది.

.....

గోలకొండ కోట సందర్శన

మార్షల్ టిటోచే

హైదరాబాద్, జనవరి 17

గోలకొండ కోట అక్కడి గోరీలు చారిత్రక స్థిరాలాల యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో ఆతని సతీమణి నేడు దర్శించారు- వీరిరెంటరాష్ట్రగవర్నర్ శ్రీ మ సేన్ సచార్ ముఖ్యమంత్రి ఎన్- సంజీవరెడ్డి తదితరులు వెళ్ళి ఆ చారిత్రక అవశేషాల మాపించారు-

మెరిసే ప్రతిదీ బంగారం కానట్లే

ప్రతి రంగు అద్దం నిజమయిన గ్లాస్ కాదు సులోచనాలనెప్పుడు నమ్మకమైనచోట కొనాలి.

మేనేజరు షోరూం డా॥ లుఖ్మాన్‌గారు

జనతా ఆప్టీషియన్

కంటి అద్దముల నిపుణులు, నేత్ర చికిత్సకులు. న్యూ వసంత్ విహార్ లాడ్జి, ఎదురుగా నిజాం పాహి రోడ్, హైదరాబాద్.

ఫోన్: 5141.

బ్రాంచి ఆఫీస్
3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్.

విళంబి సం॥ పుష్య శుద్ధ॥ నవమి
రా 7-1 భర 3 రా 3-34
ప వ 11-29 మొ: 1-8 వరకు
(శాలివాహన శకము: 28-10-1880)
1959 జనవరి 18 ఆదివారము

విళంబి సం॥ పుష్య శుక్ల॥ దశమి
రా 9-26 కృత్తిక తె 6-19
సా వ 4-53 మొ: 6-43 వరకు
(శాలివాహన శకము: 29-10-1880)
1959 జనవరి 19 సోమవారము

మనస్సు - బుద్ధి

"మానవుని మనస్సు వ్యక్తిగతముగను, బుద్ధి సామాజికముగను ఉండును. ఎందువల్లననగా బుద్ధి సమాజములో వికసించియే మానవులకు లభ్యమగుచుండును. కనుక మానవుడు వ్యక్తిగతమైనమనస్సుయొక్క పట్టుదలను పరిత్యజించి సామాజికమైన బుద్ధిని అభ్యసించవలెను."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 జనవరి 18

ఆదివారము

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయము

న్యూయార్కులో ఒకానొక సమావేశమునందు ప్రసంగించుచు, పాకిస్తాన్‌కు అమెరికా యిచ్చుచున్న ఆయుధ సహాయము వలన కలుగు దుష్టఫలితాలనుగూర్చి భారతరాయబారి శ్రీ యం. సి. చాగ్లా చక్కగా వివరించి యున్నారు. అమెరికా నుండిలభించుచున్న ఆయుధసహాయము పాకిస్తాన్‌లో ఒక విధమైన యుద్ధోన్మాదము కలుగజేయుచున్నదని అనుమానించుటకు కావలసినన్ని నిదర్శనాలను చూపించవచ్చును. భారతదేశముతో యుద్ధము చేయుటకు వెనుదీయమని పాకిస్తాన్ నాయకులు పలుమారుచేసిన ప్రకటనలు యీ సందర్భమున గమనించదగియున్నవి. ఇటువంటిపరిస్థితులలో ఆయుధసహాయమును అమెరికా ఇంకను కొనసాగించుట భారతదేశముపట్ల స్నేహపూర్వకమైన చర్యకాజాలదు.

పాకిస్తాన్‌పట్ల భారతదేశానికి సంపూర్ణ సుహృద్భావము కలదు- నిర్యుద్ధ ప్రకటనమీద సంతకము చేయవలసినదనిపాకిస్తాన్‌ను భారతదేశము పలుమారు ఆహ్వానించినది. కాని యీ ఆహ్వానమును పాకిస్తాన్ అంగీకరించలేదు. కొంచెము సూక్ష్మముగా పరిశీలించినచో, భారతదేశముపట్ల ద్వేషమే పాకిస్తాన్ విదేశాంగ నీతికి ప్రధాన ప్రాతిపదికయని వెల్లడి యగుచున్నది. కాశ్మీరును ఒక పాచికగా ఉపయోగించుకొనుచు, భారతదేశముపట్ల విషమును వెలిగ్రక్కుచు, పాకిస్తాన్ అధినేతలు, అక్కడి ప్రజలకు అరచేతిలో వైకుంఠము జూపించుచున్నారు. తన కన్ను ఒక్కటి పోయినను ఫరవాలేదు కాని, ఎదుటివానికండ్లు రెండు పోవలెనను కథను ఇండియా యెడల పాకిస్తాన్ వైఖరి స్ఫురింపజేయుచున్నది.

ఇప్పటి పాకిస్తాన్ అవతరణ జరిగి పదకొండు సంవత్సరాలు గడచిపోయినవి. ఈ పదకొండు సంవత్సరాలలో మంత్రి వర్గాల బర్తరఫ్, గవర్నర్ల బర్తరఫ్ బహుపర్యాయములు జరిగినవి. పాకిస్తాన్ ప్రధాన మంత్రిని గూడ గవర్నర్ జనరల్ తొలగించిన నిదర్శనాలు కలవు. ఈ పరిణామాల ఫలితముగా పాకిస్తాన్‌లో ఒక సైనిక నియంతృత్వము యేర్పడినది. ఈనియంతృత్వము ఇంకనుయేమి పరిణామాలకు దారితీయగలదో చెప్పుటకు వీలులేదు.

పాకిస్తాన్ అవతరణనుండి యీనాటి వరకు అక్కడ ఒక పర్యాయమైనను సాధారణ యెన్నికలు జరుగలేదు. ఈ మధ్యనే పాకిస్తాన్ రాజ్యాంగము రద్దుచేయబడినది. ఇక ముందు పాకిస్తాన్ కొరకు సిద్ధము చేయబడుచున్న రాజ్యాంగములో ప్రజాస్వామ్యానికి యేమి స్థానము లభించగలదో చూడవలసియున్నది. ఈ పరిస్థితులలో సుఖవంతముగా, ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవించుచు, సర్వతోముఖముగా అభివృద్ధిపొందుచున్న కాశ్మీరులో జనవాక్య నిర్ధారణ కావలెనని ఉపన్యాసాలను పాకిస్తాన్ నాయకులు ఇచ్చుట హాస్యాస్పదముగా నున్నది. ఈవిధమైన పాకిస్తాన్‌కు ఆయుధసహాయము చేయుటవలన అమెరికా ప్రజాస్వామ్యమునకు వ్యతిరేకముగా, నియంతృత్వశక్తులను బలపరచినదికాగలదు. సమస్త ప్రపంచములోని ప్రజాస్వామ్య రాజ్యాలలో భారతదేశము అగ్రగణ్యమైనది. భారతదేశములో ప్రజాస్వామ్యము వర్ధిల్లుట ప్రపంచశాంతికి మిక్కిలి అవసరము. ఈ పరిస్థితుల నన్నింటిని గమనించవలసినదని శ్రీ యం. సి. చాగ్లా చేసిన హెచ్చరిక అమెరికాప్రభుత్వము పాటించుట మిక్కిలి అవసరము.

అంతరిక్షంలో 3 కోట్ల కిలోమీటర్ల ఎత్తున సోవియట్ రాకెట్

మాస్కో, జన 17

ప్రస్తుతం సోవియటురాకెటు అంతరిక్షంలో 3 కోట్ల మైళ్ళ దూరాన వున్నది.

ఈ రాకెటు ప్రయోగం రాకెటు సాంకేతిక విజ్ఞానంలో ఒక బ్రహ్మాండమైన ముందడుగు. భూమ్యాకర్షణ శక్తిని దాటిపోవడానికి యీ రాకెటు సాధించిన వేగం సెకండుకు 11200 మీటర్లు; యీ వేగం, భూమికి తొలి ఉపగ్రహం పంపడానికి అవసరమైన 8000 మీటర్ల వేగం కంటె 40శాతం ఎక్కువ. కాబట్టి ఇంధనంఖర్చుకూడా ఎక్కువైంది.

కృత్రిమ గ్రహం దాదాపు 1న్నర టన్నుల బరువుంది; అంటే అత్యంత బరువైన మూడవ సోవియట్ స్పుత్నిక్ కంటే 150 కిలో గ్రాములు ఎక్కువ.

భూమ్యాకర్షణ శక్తిని దాటి పోవడానికి రాకెటు మరిభాగం 160,000 కిలోవాట్లకు పైగాశక్తిని పొందాలి, అంటే ఒక పెద్ద విద్యుత్ కేంద్రమంత అన్నమాట.

ఇటువంటి ప్రయోగానికై సన్నాహాలకు చాలాకాలం అవసరమైందంటే సహజమే మూడవ సోవియటు స్పుత్నిక్‌వదిలిన తరవాత ఏడున్నరమాసాలకు రోదసీ రాకెటు వదలబడిందంటే సోవియటు శాస్త్రజ్ఞులు తొందరపడలేదనీ, ఎలాగైనాసరే యీ విషయములో అమెరికాను దాటిపోదామనే వుద్దేశం వారికిలేదనీ వెల్లడవుతూంది

అంగారక గ్రహానికి వెళ్ళడానికి సోవియటు రాకెటుకు సెకండుకు మరొక 200 మీటర్ల వేగం మాత్రమే అవసరముంది. సోవియటు రాకెటు విజ్ఞానం అతి త్వరగా పెంపొందుతూండడంవల్ల శుక్ర అంగారక గ్రహాలకు రాకెట్లను పంపడానికి యిక ఎంతో కాలంపట్టదని గ్రహించవచ్చును.

రూర్ కేలా ఖిలాయి ఉక్కు కర్మాగారాలు

ఫిబ్రవరి తొలివారంలో ఉక్కు కరగించే కొలుములకు ప్రారంభోత్సవం

కొత్తఢిల్లీ, జనవరి 17

ఫిబ్రవరి మొదటి వారంలో రూర్ కేలా ఖిలాయ్ ఉక్కు కర్మాగారాలలో ఇనుము పోతపోసే తొలి కొలుములకు భారతాధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ ప్రారంభోత్సవం భారతదేశపు పారిశ్రామిక అభ్యుదయంలో ప్రధాన ఘట్టం కాగలదు- కేంద్ర ఉక్కు గనులు ఇంధన శాఖమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు పత్రికా ప్రతినిధులకు ఈ అంశాన్ని వెల్లడిచేశారు.

రాష్ట్రపతి రూర్‌కేలాలో ఉక్కుపోతపోసే కొలిమికి ఫిబ్రవరి 8వతేదీన ఖిలాయ్‌లో నాల్గవ తేదీన ప్రారంభోత్సవం చేయగలరు నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించే వల్లికు విభాగంలోని ఈ ఫ్యాక్టరీల నిర్మాణం సంపూర్తి అవుతున్నది. ఈ సంవత్సరాంతంవరకు ఐదుఫ్లాట్లు ఫర్నీసెస్ [కొలుములు] నిర్మాణం పూర్తి కాగలదని ఇందులో రెండు ఖిలాయిలోను రెండు రూర్ కేలాలోను ఒకటి దుర్గాపూర్‌లోను నిర్మించబడుచున్నవని 1959లో నిర్మాణంతోపాటు ఉత్పత్తి గూడా గమనార్హంగా అభివృద్ధి చెందగలదని శ్రీ స్వర్ణసింగ్ సూచించారు- అధికంగా పారిశ్రామిక అభివృద్ధిని సాధించిన దేశాలతో పోల్చి చూచినా గత మూడేండ్లలో రూర్ కేలాఖిలాయి కర్మాగారాల పూర్తి చాలా త్వరితగతి నే జరిగినదని చెప్పాలి. ఇందుకు మనం గర్వపడవచ్చునని వీరన్నారు.

రైలాలో ఉక్కుఉత్పత్తి విధానాల పరిశీలనకు మార్చి తొలివారంలో ముగ్గురు లేక నలుగురు టెక్నీషియన్లు గల టీము పంపబడగలదని స్వర్ణసింగ్ వెల్లడిచేశారు- రూర్ కేలా నిర్మాణం లేక నిర్వహణలో అసమర్థత తమకు ఏమీ కాన్పించడం లేదన్నారు.

.....

మార్టిన్‌కంటే శక్తిమంతమైన కొత్త ఔషధం

సర్వబాధా నివారిణి "ఎన్ ఐ హెచ్ 7519"

వాషింగ్‌టన్, జనవరి 17

అన్ని నొప్పులను నివారించడంలో మార్టిన్‌కంటే ఎన్నోరెట్లు శక్తిమంతంగా పనిచేసే ఒక నూతన ఔషధాన్ని అమెరికన్ శాస్త్రవేత్తలు కొందరు కనిపెట్టారు.

వైద్య పరిశోధన రంగంలో ఆ నూతన ఔషధం "ఆశ్చర్య కరమైన అభివృద్ధి" అని ఆరోగ్య, విద్యా, సంక్షేమశాఖామంత్రి డాక్టరు ఆర్థర్ ఎస్- ఫ్లెమింగ్ మొన్న మంగళవారం నాడు వర్ణించారు-

ఇంకా పరీక్షా ఘట్టంలో ఉన్న ఆ కొత్త మందుకు "ఎన్ ఐ హెచ్ 7519" అని పేరుపెట్టారని ఒక పత్రికా సమావేశంలో ఆయన వెల్లడి చేశారు- మార్టిన్ తయారు చేయడానికి మూలద్రవ్యంగా వాడే నల్లమందునుంచి గానీ లేదా తదితర బాధా నివారక ఔషధాలనుంచి గానీ దానిని తయారు చేయలేదనీ, కోల్‌టార్ జనిత పదార్థాలనుంచి తయారు చేశారనీ, టెంటోమార్ఫిన్స్ అనే మిశ్రమాల నూతన వర్గానికి అది చెందుతుందనీ డాక్టరు ఫ్లెమింగ్ తెలిపారు-

బాధలను నివారించటంలో అత్యంత శక్తిగల ఈ నూతన ఔషధం మార్ఫిన్‌కంటే మంచిదనీ,దురలవాటు కలిగించదనీ అన్నారాయన- ఆర్థ్రిటిస్, మెటబాలిక్ వ్యాధి విషయాల జాతీయ సంస్థకు చెందిన డాక్టరు ఎవరెట్ బి- మే, ఆ సంస్థ శాలూకు అనాల్జెసిక్స్ విభాగం ముఖ్యోద్యోగి డాక్టరు వాధన్ బి-ఎడ్డీ కలిసి ఈకొత్త మందు కనిపెట్టారు-

విదేశాలకుకూడా ఈ నూతన ఔషధం లభింపచేసే వాక్కులు ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంక్రమించేటందుకు తగిన అవకాశాలను గురించి అమెరికా ఆలోచిస్తున్నదని ఫ్లెమింగ్ అన్నారు- "విశ్వశాంతి స్థాపనకై అంతర్జాతీయంగా జరిగే కృషికి, అమెరికాలోని వైద్య పరిశోధనల ఫలితాలను ప్రపంచానికి విస్తరింప చేయటంవల్ల మరింత దోహదం చేకూరగలదని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ పదేపదే ప్రబోధిస్తున్నారు- ఈ ఔషధాన్ని ఇతర దేశాలకు పంపించడం మూలంగా అట్లా చేసిన వారమవుతామని ఆశిస్తున్నాం" అన్నారు డాక్టరు ఫ్లెమింగ్.

మనదేశంలోని మధ్యతరగతి

మిథ్యాభిమానాల వదలనిది అభివృద్ధిలేదని ఎ. డి. గోర్వాలా వివరణ

బొంబాయి, జనవరి 17

భారతీయ సమాజంలోని మధ్యతరగతి ప్రజ తమ మిథ్యా అభిమానాల వదలి శ్రమజీవుల దృక్పథాన్ని అలవరచుకొనక పోయినచో దేశ పారిశ్రామిక ప్రగతి సందర్భంగా ఈ తరగతి నామరూపాలు లేకుండా పోగలదని ఎ. డి. గోర్వాలా హెచ్చరించారు.

మధ్యతరగతి ప్రజల రెండురోజుల సరస్సుకు పారిరంభోత్సవం చేస్తూ వీరు దేశపు ప్రస్తుత ప్రగతిని బట్టి మన దేశపు జనాభాలో సెకండరీ విద్యను పొందుచున్న వారిలో వాగ్దానశాం మాత్రమే ఉద్యోగాల పొందగలరని శ్రీ గోర్వాలా సూచించారు. ఇది ఒక బ్రిటిష్ ఆర్థికవేత్తల అభిప్రాయమని ఇప్పుడు మన దేశంలో సెకండరీ విద్యను పొందుచున్నవారు జనాభాలో పదిశాతమని అనగా వీరిలో 8 శాతము దేశానికి భారంగా నిరుద్యోగులుగా ఉండగలరని వివరించారు-

ఆయుర్వేద వైద్య విధానానికి ప్రోత్సాహం

మేజర్ జనరల్ భాటియా ప్రతిపాదన

బొంబాయి, జనవరి 17

దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయములో ఆయుర్వేద వైద్యానికి ఒక పీఠాన్ని ఏర్పరచాలని పూర్వ హైదరాబాద్ రాష్ట్ర మాజీ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎస్- ఎల్. భాటియా పేర్కొన్నారు హాఫ్కిన్స్ ఇన్‌స్టిట్యూటు వజ్రోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ భాటియా ఆయుర్వేద పూర్వచరిత్రను అభివర్ణించారు- వైద్యవృత్తిలో కలవారు మన దేశపు ఈ ప్రాచీన వైద్య సాహిత్యాన్ని చదివి పరిశోధనలు జరుపాలని మనపూర్వజులు ఈ వైద్య విధానానికి చేసిన సేవ దాని ఔన్నత్యాన్ని గ్రహించాలని కోరారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టరు బి- బి- ఘోష్ ఆధునిక పురాతన వైద్య విధానాల సమ్మేళనం అవసరమని ఇట్టి పరిశోధనలు పరిశోధిత వైద్య విధానాన్ని రూపొందించుకొనుటకు దోహదకారులుకాగలదన్నారు.

అసలైన వాడకందార్లచే న్యూస్ ప్రింటు దిగుమతి

నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, జనవరి 17

చిన్నరకం మధ్యరకం వార్తాపత్రికలనుండి ఇందిన విజ్ఞప్తులను పురస్కరించుకొని ప్రత్యేకంగా దిగుమతి చేయించిన న్యూస్‌ప్రింట్ నిల్వలనుండి న్యూస్‌ప్రింటు సంపాదించడానికి అనుసరించవలసిన విధానం సుగమం చేసినట్లు వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది-

జరుగుతున్న అర్ధ సంవత్సరానికి- 1958 అక్టోబరు- 1959 మార్చి నిర్ణయించిన దిగుమతి విధానం క్రింద అసలైన వాడకం దార్లకు అనగా పత్రికల ముద్రాపకులకు ప్రచురణకర్తలకు న్యూస్‌ప్రింటులను దిగుమతి చేసుకోడానికి లైసెన్సులు మంజూరు చేయబడుతున్నాయి-

వారికి కేటాయించిన న్యూస్‌ప్రింటులో కొంత మొత్తాన్ని దిగుమతి చేసుకోడానికి లైసెన్సులు ఇచ్చి, మిగతా మొత్తాన్ని ప్రత్యేకంగా దిగుమతి చేయించిన నిల్వలనుండి పరఫరా చేయడం జరుగుతున్నది- 10 టన్నుల లోపు కేటాయింపుగల వార్తాపత్రికల విషయంలో, ప్రత్యేకంగా దిగుమతి చేయించిన న్యూస్‌ప్రింటు నుంచే పరఫరాలు అందజేయ బడుతున్నాయి- ప్రస్తుత దిగుమతి విధానం ప్రకారం, అసలైన దిగుమతిదార్లు తమ తరపున రంగంలోవున్న ఒక దిగుమతి చారు న్యూస్‌ప్రింటును దిగుమతి చేయడానికి వీలుగా ఒక అనుమతి పత్రాన్ని సంపాదించవచ్చును. ప్రత్యేకంగా దిగుమతి చేయించే పత్రికల విషయంలోకూడా అసలైన వాడకందార్లు తాము వామినేటుచేసే సుప్రతిష్ఠితులైన దిగుమతిదార్ల ద్వారా తమ పరఫరాలను సంపాదించుకోవడానికివీలుగా అనుమతి పత్రాలను మంజూరు చేయవచ్చునని ఇప్పుడు నిశ్చయించబడింది. అసలైన వాడకందార్లు ఎవరిద్వారా తాము యీ సరఫరాలను సంపాదించగోరుతున్నారో ఆ సుప్రతిష్ఠితులైన దిగుమతిచారు పేరును న్యూఢిల్లీలోని దిగుమతి ఎగుమతుల చీఫ్ కంట్రోలరుకు తెలియజేయాలి.

.....

కేరళ పోలీస్ నిబంధనల సవరణ

ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

త్రివేంద్రమ్, జన 17

కేరళ రాష్ట్రపు పోలీస్ నిబంధనల సవరించి క్రొత్తవానిని సిద్ధంచేయుటకు ఒక ఉన్నతాధికార కమిటీని ప్రభుత్వం నియమించినది. ఈ కమిటీలో సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేటు ఎన్-సి-భట్టర్జీ (చెయిర్మన్) మోహన కుమార మంగళం అడ్వొకేటు మద్రాసు ఎస్- గురుస్వామి ఆలిలియా రైల్వేమన్స్ ఫెడరేషన్ కార్యదర్శి, కృష్ణవిశ్వ పర్సనల్ మేనేజర్స్ అసోసియేషన్ కలకత్తా, ఎమ్- కృష్ణమీనన్ కేరళ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈ కమిటీ కార్యదర్శి ఉంటారు.

ఆహారధాన్యాల టోకు వ్యాపారం

ప్రభుత్వ ధ్యేయాన్నిగూర్చి శ్రీమన్‌నారాయణ వివరణ

న్యూఢిల్లీ, జన 17

ఈనెలాఖరులోగా ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమం రూపొందించబడగలదని ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీమన్ నారాయణ తెలిపారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుత టోకువ్యాపారస్థులస్థానే సహకార మార్కెటింగ్ సొసైటీల ప్రవేశపెట్టదలుస్తున్నదని ఇదే ప్రభుత్వ ధ్యేయమని శ్రీమన్ నారాయణ వివరించారు.

అవినీతివరుల వదలివేసి ప్రభుత్వం మిగతాహోల్ సేల్ డీలర్లనుకంట్రోలు రేట్లలోఆహారధాన్యాలవ్యాపారాన్ని నిర్వహించుటకు నియమించగలదని వీరు అన్నారు. వారు ఈ వ్యాపారాన్ని నిర్వహించినందుకు పరస్పరమైన కమిషన్ ఇవ్వబడగలదన్నారు.

పోలీసుల పదయాత్రి

రూర్కి, జన 17

గ్రామీణప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను ఏర్పరచుకొనడానికి పదయాత్రలు ఉత్తమమార్గంగా రూర్కి పోలీసులు స్వీకరించారు. ఈజిల్లాపోలీసులు జనవరి 13 వ తేదీనుండి ఈపద్ధతినిఆచరణలో పెట్టుచున్నారు. మొత్తం 50 గ్రామాలలో ప్రస్తుతానికి పదయాత్రి చేయ నిర్ణయించుకొన్నారు.

ఆదిలాబాద్‌లో రైతుల ప్రదర్శన

రెవెన్యూ, ఇరిగేషన్ మంత్రుల రాక సందర్భంగా

ఆదిలాబాద్, జన 17

ఆదిలాబాద్ జాలూకాలోని 50 గ్రామాలకు చెందిన రైతులు దాదాపు నాలుగు వేలమంది ఈ నెల 11 న ఇక్కడికి రాష్ట్ర రెవెన్యూ మరియు ఇరిగేషన్ మంత్రులు వచ్చిన సందర్భముగా ప్రదర్శనం జరిపారు. జిల్లా కిసాన్ సభ అధ్యక్షులు రామకృష్ణ శాస్త్రి వాయకత్వంలో రైతుల ప్రతినిధివర్గం ఒకటి మంత్రులను కలిసి వాణిజ్యసంబంధాలపై ప్రత్యేకశిస్తును రెండు సంవత్సరాలవరకు రెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వ భూముల దున్నేవారిపై జరిమానాల వేయడాన్ని వారిని తేదఖలు చేయడాన్ని నిరోధించాలని గత సంవత్సరపు చిన్న మొత్తాల పట్టిఫికెట్లు పంచాలని కోరారు. పరిపాలన లోగల రెడ్‌చేపిజాన్ని లంచగొండితనాన్నినిర్మూలించడానికి గట్టిచర్యలు తీసుకోవాలని ఒక మెమోరాండం సమర్పించబడినది గ్రామాధికారులకు మారుగా ఉపాధ్యాయులకు చిన్న మొత్తాల పొదుపు సర్టిఫికెట్ల అమ్మకపు కార్యతను ఇవ్వాలని కోరినది ఈ ప్రతినిధివర్గం.

సాంస్కృతికశాస్త్రీయ రంగాలలో సహకారం

ఇండియా - యుగోస్లావియాలు నెరపాలని మార్షల్ టిటో

హైదరాబాద్, జనవరి 17

ఇండియా - యుగోస్లావియాలు సంస్కృతి మరియు శాస్త్రీయ రంగాలలో ఎక్కువ సాన్నిహిత్యాన్ని నెరపాలని యుగోస్లావ్ అధ్యక్షులు మార్షల్ టిటో ఇక్కడ అభిప్రాయపడినారు. ఇట్టి సహకారం పరస్పర అవగాహనను పెంపొందించడమేకాక ఉభయ దేశాలు సాగిస్తున్న పునర్నిర్మాణ కృషికి బలాన్ని ఇవ్వగలవని అన్నారు.

యుగోస్లావ్ అధ్యక్షులు నేటి ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం వద్ద బ్రహ్మాండమైన విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ పైవలా ఇచ్చారు. యూనివర్సిటీవద్ద వీరికి ఛాన్సలర్ శ్రీ సంజీవరెడ్డి వైస్ ఛాన్సలర్ డి.ఎస్. రెడ్డి ఇతర విశ్వవిద్యాలయ అధికారులు స్వాగతం చెప్పారు.

"ఉభయ దేశాలు ఒక ధ్యేయంతో పురోగమిస్తున్నాయి. సహజీవన సూత్రాలపై పనిచేస్తున్నాయి. ఇవే సూత్రాలు ప్రాతిపదికగా అన్ని రంగాలలోను ఎక్కువ సాన్నిహిత్యాన్ని నెరపి పరస్పరం లాభంపొందవచ్చును. ఉభయ ప్రజల నిర్మాణాత్మక కృషి ఈ దిశన అభివృద్ధి చెందడం వాంఛనీయం" అని మార్షల్ టిటో పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు భారతీయ యువకులకు తమ అభినందనలు అందచేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉండాలని దేశానికి వారు బాగా సేవ చేయగలుగాలని ఆకాంక్షించారు. తమకై ఎదురు చూస్తున్న బాధ్యత సమర్థవంతంగా నిర్వహించగలుగాలని కాంక్షించారు. ఉభయదేశాలస్నేహం చిరస్థాయి కావాలని కోరారు.

తొలుత మార్షల్ టిటోకు స్వాగతం ఇస్తూ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డి.ఎస్. రెడ్డి మాట్లాడారు.

పాకిస్తాన్ దళాల కాల్పులు

అస్సాంలోని ఇండియా సరిహద్దు గ్రామాలపై

షిల్లాంగ్, జన 17

అస్సాంలోని ఖాసీ జైంత్యా కొండల జిల్లాలోని కరోయిగోరా గ్రామముపై పాకిస్తాన్ సాయుధ దళాలు కాల్పుల ప్రారంభించినవి. కాచార్ జిల్లాలోని పథారియా రిజర్వు అడవిలోని హార్తకిచెలాపై గూడా పాక్ దళాలు కాల్పుల జరిపినవి. మరో గ్రామంలో పాక్ సైనికదళాల పాయముతో పాకిస్తానీలు భారతీయుల వరిచేలకు నిప్పంటించి వంటను వాళనం చేశారు.

సమాజాభివృద్ధి బ్లాకుల కేటాయింపు

ప్రజల స్వయం సహాయాన్ని బట్టి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 17

ఈపాక్షి పూర్వాభివృద్ధిబ్లాకుల కేటాయింపు, ప్రస్తుత పూర్వాభివృద్ధి బ్లాకులను ప్రథమ దశ బ్లాకులుగా మార్చివేయడం యీ కార్యక్రమం. ఆయా ప్రాంత ప్రజలు చూపే స్వయం సహాయాన్ని బట్టి జరుగవలసి ఉంటుందని కేంద్రసంఘం ఇటీవల నిర్ణయించింది.

ఏ ప్రాంతంలో నయినా సమాజ వికాస కార్యక్రమాన్ని ప్రారంభించడం, లేదా ప్రస్తుత బ్లాకును కొనసాగించడం యీ క్రింది విషయాలను బట్టి ఉంటుంది:

1. గ్రామంలో పారిశుద్ధ్యం, 2. కంపోస్టు గోతుల త్రవ్వకం, విసోదం, 3. పంచాయతీలు వహించే బాధ్యతలు 4. సహకారసంఘాల కార్యకలాపాలు, 5. స్థానిక పరిస్థితులనుబట్టి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించే యితర షరతులు.

జిల్లా కలెక్టరు జిల్లా అభివృద్ధిసంఘముతో సంప్రతించి, ఒకానొకప్రాంతం పైవిషయాల దృష్ట్యా సంతృప్తికరంగా పని చేస్తున్నదాలేదాఅనేది నిర్ణయించవలసి ఉంటుందని, సమాజవికాస సహకార మంత్రిత్వ శాఖవారు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశారు. బ్లాకు కొనసాగింపతగిన శాలం ప్రజల స్వయం సహాయ కార్యక్రమాలు ఉద్ధృతంగా కొనసాగేటట్టు చూడవలసిందని కూడా మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఏటా ప్రథమ దశ, ద్వితీయ దశ బ్లాకు జాబితాలు బడ్జెటులోని స్థానిక కార్యకలాపాల కేటాయింపును బాగాపనిచేసే పంచాయతులకు మాత్రమే బ్లాకుఅభివృద్ధి సంఘం మంజూరు చేస్తుంది.

పాకిస్తానులో దాచబడిన ధనం

కరాచి, జన 17

పాకిస్తానులో ప్రభుత్వానికి తెలియకుండా ప్రజలచే దాచుకొనబడిన ధనం జనవరి 15వ తేదీ అర్ధరాత్రివరకు స్వచ్ఛందంగా వెల్లడి చేయబడిన వివరాల అనుసరించి రు- 122 కోట్లు- ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఈ సమాచారాన్ని అందిస్తూ ఇంకా జిల్లాల నుండి పూర్తిసమాచారం అందలేదని బహుశః దాచబడిన అస్తుల వివరాలు మరికొంత పెరుగవచ్చునని సూచించారు

విమానం కూలి 52 మంది మృతి

బోనస్ ఐరిస్, జన 17

ఇక్కడికి 200 మైళ్ళదూరంలోగల మార్డల్ ప్లాటా సమీపంలో 52 ప్రయాణికులుగల అర్జంటైనా ఎయిర్ లైనర్ సముద్రంలో కూలిపడినది. దీనిలోని ప్రయాణికులు వైమానికులు మరణించి ఉంటారని భావింపబడుతున్నది.

....—

జమ్మూపై ఆచోకి తెలియని విమానాలు

జమ్మూ, జనవరి 17

నిన్నసాయంత్రం దాదాపు ఇరువది నిముషాలసేపు ఆచోకి తెలియని జెట్ విమానాలు జాలుగు జమ్మూపై ఎగిరినవి. ఈ విధంగా జరుగడం ఇది మ

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

18-1-1959 ఆదివారమునుంచి 24-1-1959 శనివారమువరకు

గ్రహగతి:- మీనములో కేతువు - 24 వతకు మేషములో కుజుడు - 24 నుంచి వృషభములో కుజుడు-కన్యలో రాహువు - వృశ్చికములో గురుడు-ధనుస్సులో శని, బుధులు, మకరంలో రవి, శుక్రులు-మేష, వృషభ, మిధున, కర్కటకములయందు చంద్రుడు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము సుఖముతో ప్రారంభమై ఆరోగ్యము లో అంతమవుతుంది. జయప్రదమైన కాలము, సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కుటుంబ పీడ, క్లేశము, కార్యవిఘ్నము, దుఃఖము, అవమానము సంప్రాప్తమవుతవి. 24 వరకు భేదము 24 నుంచి వ్యయము, 22, 23 తేదీలు మంచివి. అశ్విని - ఆకస్మిక ధనవ్యయము, 19 ఇష్టమిత్రగోష్ఠి, కాముచింత. 23 బంధుదర్శనము, ధనలాభము. 24 ఇష్టమిత్రగోష్ఠి, విశోదక్రీడాసక్తి. భరణి-విచిత్ర వస్తులాభము, 19 బంధుదర్శనము, సుఖభోజనము. 24 బంధుదర్శనము, మతిమరపు. ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము. కృత్తిక- యత్నీకృత కార్యాలన్యము, 20 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. 24 బంధుదర్శనము, ధనలాభము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని దరిద్రదశ, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 24 వరకు సంతాపము 24 నుంచి భేదము, 24వ తేదీ మంచిది. రోహిణి - క్రయవిక్రయ మూలక ధనలాభము. 20 బంధుదర్శనము, అమితాహార భక్షణము. మృగశిర - రాజకీయ వ్యవహార జయము, 21 బంధుదర్శనము, విచిత్ర వస్తుసందర్శనము ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర,
పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము ప్రమోదంతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. కలహము, భీతి, అనారోగ్యము, వ్యసనము, దండుగలు, దుఃఖము సంప్రాప్తమవుతవి. 24 వరకు జయము 24 నుంచి సంతాపము. ఆర్ద్ర - రాజకీయ వ్యవహార జయము, 21 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ. 22 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వివాద. పునర్వసు - మిత్రజన సహాయము. 22 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, మంద వ్యవహారములు.

కర్కటకము:

పునర్వసు 4 వ పాదము,
పుష్యమి, ఆశ్లేష

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము, ఆభరణప్రాప్తి యుండగలదు. సౌఖ్యము ఇనుమడించియుంటుంది, కాని అనారోగ్యము, క్లేశము, కలహమునంప్రాప్తమవుతవి. 24 వరకు ధననాశము 24 నుంచి జయము, 18 వ తేదీ మంచిది. పుష్యమి- సంగీత సాహిత్య నరనన్లాపములయందు ఆసక్తి. 18 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 22 బంధుదర్శనము, పుణ్యకథాశ్రవణము. 23 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ నల్లాపము. ఆశ్లేష - ప్రయత్నముతో కార్యసాధనము, 18 బంధుదర్శనము, ధనవ్యవహారములో ఆలస్యము 19 బంధుదర్శనము జ్యోతిష్య సంగమము ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము.

సింహం:

మఘ, పూర్వాఫల్గుణి, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని దరిద్రదశ, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 24 వరకు సంతాపము 24 నుంచి భేదము, 24వ తేదీ మంచిది. మఘ - క్రయవిక్రయ మూలక ధనలాభము. 20 బంధుదర్శనము, అమితాహార భక్షణము. పూర్వాఫల్గుణి - రాజకీయ వ్యవహార జయము, 21 బంధుదర్శనము, విచిత్ర వస్తుసందర్శనము ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శుభప్రాప్తియుంటుంది. కాని అనారోగ్యము, చిత్తచాంచల్యము, ఆపద, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 24 వరకు ముప్పిరిగొన్న భయము 24 నుంచి వ్యయము. 22, 23 తేదీలు మంచివి. హస్త-రాజకీయ వ్యవహారాటంకము, 20 బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము. చిత్త-మిత్రజనవశ కార్యానుకూల్యము, 21 బంధుదర్శనము, చంచలమనస్సు ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము.

తులః:

చిత్త 3, 4 పాదములు,
స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద్యోగము విడువకుండా ఉంటుంది. సంతోషం ఎడతెగకుండా ఉంటుంది. కాని లోకుల చూపులో మలకనయగుట, హాని, వ్యయము సంప్రాప్తమవుతవి. 24 వరకు కలహము, 24 నుంచి భీతి. 18, 24 తేదీలు మంచివి. స్వాతి - యత్నకార్యదీక్ష, 21 బంధుదర్శనము, సాధుజన సందర్శనము 22 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము. విశాఖ-మహామహులమైత్రి, 22 బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము,
అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము లాభము ఇనుమడించి యుంటుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని హాని, త్రిపుట, క్లేశము సంప్రాప్తమవుతవి. 24 వరకు త్రిగుణీకృతలాభము 24 నుంచి కలహము. 18, 19, 20, 21 తేదీలు మంచివి. అనూరాధ- నూతనకార్యనిర్మాణము 18 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము, 22 బంధుదర్శనము కఠిన సంతాపము. 23 ఇష్టమిత్రగోష్ఠి, నిర్నలమనస్సు. జ్యేష్ఠ - పరిస్థితులు మారుట. 18 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 29 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట, ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ
1 పాదము.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. అదృష్టము కలిసివస్తుంది. కాని విరోధము, భీతి, ఆపద, హాని, నిర్బంధ పరిస్థితి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 24 వరకు వైకల్యము 24 నుంచి లాభము 20, 21, 22, 23 తేదీలు మంచివి. మూల-బంధువులైన మిత్రుల వల్ల మోసము, 19 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష. 23 బంధుదర్శనము ధనలాభము. 24 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము. పూర్వాషాఢ. ఆత్మబంధువైషమ్యము, 19 బంధుదర్శనము ధనలాభము. 24 బంధుదర్శనము నూతన స్త్రీ దర్శనము. ఇష్టమిత్రగోష్ఠి, కేళీ కౌతుకము. ఉత్తరాషాఢ - ప్రాణమిత్ర వైషమ్యము 20 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము. 24 బంధుదర్శనము సంగీత సరస నల్లాపములు.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము, సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము బాగానే ఉంటుంది. కాని అనారోగ్య లక్షణాలు కూడా ఉంటూ ఉంటవి. లోకము, స్థానచలనము, సంతాపము సంప్రాప్తమవుతవి. 24 వరకు శత్రుభీతి 24 నుంచి వైకల్యము. 22, 23, 24 తేదీలు మంచివి. శ్రవణం- ధనవిషయమై ప్రయత్నము. 20 బంధుదర్శనము, అధిక వ్యయము. ధనిష్ఠ-నూతన వ్యాపార ప్రయత్నము, 21 బంధుదర్శనము, ప్రయాణలోందర. ఇష్టమిత్రగోష్ఠి, కలసి వచ్చిన పని చెడుట.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం,
పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభింది ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఐశ్వర్యయోగము కొనసాగుతుంది. కాని విడువని వ్యయమే కాకుండా ధననష్టము కూడా ఉంటుంది. పొరబాటులు ఉంటవి. 24 వరకు ఇనుమడించిన లాభము 24 నుంచి శత్రుభీతి. 18, 24 తేదీలు మంచివి. శతభిషం - ఆకస్మిక రాజనన్మానము, 21 బంధుదర్శనము శరీరపీడ 22 ఇష్టమిత్రగోష్ఠిచోరభీతి. పూర్వాభాద్ర-యత్నీకృత కార్యసాధనము. 22 బంధుదర్శనము, సత్కథాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, ధననాశము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. సంతానక్లేశయన్ను ఒనగూడుతుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని వైరము, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 24 వరకు వ్యయం 24 నుంచి లాభం. 20, 21 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-స్వాధికారాభివృద్ధి 18 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము. 22 బంధుదర్శనము శరీరక్లేశము. 23 ఇష్టమిత్రగోష్ఠి నీటికి సంబంధించిన వస్తులాభము. రేవతి-స్వప్రజ్ఞా కార్యాలోచనము, 18 బంధుదర్శనము ధననిక్కచ్చి. 23 బంధుదర్శనము వర్తకజనస్నేహము. ఇష్టమిత్రగోష్ఠి, శ్వేతవస్తులాభము.

మన విజ్ఞానము - వేద ప్రమాణము

శ్రీ నూకల సత్యనారాయణ శాస్త్రి

ప్రశ్న:-మానవ శిరస్సు యొక్క నిర్మాణమెట్లుండును?

నమా:- మానవ శిరస్సు మూడు భాగములుగా విభజింపబడినది. అవి రోమములు, చర్మము, కపాలము అనునవి.

ప్రమా: త్రేధా విహితగ్రం హిశిరః, లోమ ఛవీ కపాలం. (కృ-య-బ్రా. 1-2-6).

ప్రశ్న:- క్షయ రోగాదుల వలన శరీరము కృశించినచో శిరస్సు కూడ దానితో కృశించునా?

నమా:- రోగాదులవలన కలుగు కృశత్వము శిరస్సునకు చెందదు. శరీరము క్షీణించినను శిరస్సు ఒకే విధముగా నుండును.

ప్రమా: న మేద్యతో/ ను మేద్యతి. న కృశ్యతో/ ను కృశ్యతి. (కృ- య- బ్రా. 1-2-6).

ప్రశ్న:- మానవ శరీరమున పవిత్రమైన భాగమేది?

నమా:- నాభికి పై భాగమున నున్న శరీరము పవిత్రమయినది. నాభికిక్రిందు భాగమున గల శరీర మపవిత్రమయినది. ప్రమా:- ఊర్ధ్వం వైపురుషస్యనాభ్యై మేధ్యమవాచీనమమేధ్యం. (కృ - య - నం - 6 1 - 3)

ప్రశ్న:- శరీరమునందు రోమ నిర్మాణమెట్లుండును?

నమా: శరీరము నందంతటను రోమావళిపైనుండి క్రిందుభాగమునకు చాలుగానుండును. దానినే అనులోమ మందురు. జాతులలో గూడ నట్లున్న జాతులకును అనులోమ జాతులనియును క్రిందునుండి పైకి జనించిన జాతులకు విలోమ జాతులనియును ప్రచారము దీనినుండియే వచ్చినది. మోచేతినుండిమణిబంధమువరకుగల క్రిందుభాగము మాత్రము విలోమముగా నుండును. అనగాహస్తములను ప్రాగగ్రముగా చాపినచో రోమములు పశ్చిమాగ్రములుగా నుండును.

ప్రమా: .... అరత్నౌ ప్రాంచ్యు పరిష్టాల్లోమాని. ప్రత్యం చ్యధస్తాత్॥ (కృ - య - నం - 6 - 1 - 3).

ప్రశ్న:- లలాట భాగమున రోమములు లేకుండుటకు కారణమేమి?

నమా:- ప్రజాపతి ప్రజలను సృజించి అలసి స్వేదయుక్తమగు తన లలాటమును తన హస్తముతో పరిమార్జనము చేసికొనెను. అందు వలన లలాటమున రోమములు జనింపకుండెనని వేదమున ప్రమాణము కలదు.

ప్రమా: (కృ య. బ్రా 2-1-2)యదుదమృష్ట॥ తస్మాద్రరాటే కేశానృసంతి

ప్రశ్న:- కుడ కర్మను గురించి వేదమున నేమి చెప్పబడినది?

నమా:- రాకేనులు కేశములను, శ్మశ్రువులను (గడ్డము మీసములు) కక్షములను క్రమముగా చేసికొని పరాజయమును పొందిరి. కనుక ఆ పద్ధతి ఆచరణ యోగ్యము కాదు. దేవతలు కక్షములు (చంకలు)శ్మశ్రువులు కేశములను క్రమముగా చేసికొని విజయమును సాధింపగలిగిరి. కనుక నాపద్ధతి యాచరణయోగ్యమయినది. ఇదికాక మనువు వేరొకపద్ధతి ననుసరించి చెప్పెను. శ్మశ్రువులు. కక్షములు కేశములు క్రమముగావపనము చేసికొనవలెనని నిర్ణయించెను. కనుక మనుప్రోక్తము మానవులకాచరణ యోగ్యమైనది.

నఖములు తీయుటలోగూడ దక్షిణ హస్తమునందలి నఖములను కనిష్ఠికనుండి అంగుష్ఠమువరకు తీసివేమ్మట వామహస్తమును, పాదములను నాక్రమముననే తీసికొనవలెనని నిర్ణయింపబడినది.

ప్రమా:- నఖశ్మశ్రూణ్యగ్రే వపత, అధో పపక్షౌ, అథకేశాన్. (కృ - య - బ్రా. 1 - 5 - 6).

సవ్యస్యాగ్రే / కనిష్ఠికాతో, హస్త్యాన్యగ్రే, అథరుద్యాన్. (అపస్తంబ శ్రౌత సూత్రము. 10 వ ప్రశ్న).

ప్రశ్న:- ఎట్టి క్షురముచే వపనము చేసికొనవలయును?

నమా:- ఉక్కురాగికలిపి తయారుచేసిన క్షురముతో వపనము చేయించుకొనవలయును.

ప్రమా: లోహితాయసేనవివర్తయతే (కృ - య - బ్రా 1 - 5-6)

ప్రశ్న: కర్ణములందును హస్తగళాదులందునుసవర్ణాభరణములుధరింపవలెనని ప్రమాణము కలదా?

నమా:- కర్ణవేధ (చెవులు కుట్టుట) చేసి కర్ణములందు తప్తకాంచనమును ధరింపవలెను. ఇది విధి వాక్యముగా నుండుటచే (తప్పక ధరించియే తీరవలెననినిర్ణయిం పబడుటచే) కర్ణవేధ తప్పని సరిగాచేయునాచారముకలదు. అదియునుగాక శక్తియున్నచో మోయగలిగినన్ని బంగారు వస్తువులను గళమునందును,హస్తాంగుళులందును కటిభాగమునందును ధరింపవచ్చును వైద్య శాస్త్రానుసారముగ కూడ నిది ఆరోగ్యప్రదమును రోగనివారకమునని నిర్ణయింపబడినది.

ప్రమా:- తస్మాత్సువర్ణగ్ హిరణ్యం భార్యం. (కృ - య - బ్రా. 2-2-4).

ప్రశ్న:- మానవ శరీరములో నేభాగము బలిష్ఠమైనది?

నమా:- శరీరములోని దక్షిణ భాగము వీర్యవత్తరమైనది. మనము కుడిచేతితో అధికమగు భారమును వహింపగలుగుచున్నాము. "వాయునాకు దక్షిణ హస్తము" అను లోకోక్తికిదియే యాధారము.

ప్రమా: దక్షిణోర్ధ ఆత్మనో వీర్యవత్తరః. (కృ-య-బ్రా-5-3-2)

ప్రశ్న:- మానవుడే హస్తముతో నన్నమును భుజింపవలెను ప్రమాణము వేదమున నుండుటచేతనే అనాటినుండియు నేటివరకు నా యాచారము వచ్చుచున్నది. నేడు మనమును మంసంతానమునకు నల్లే బోధించుచున్నాము. అన్ని మతములకంటెను వైదికమతమే అధిమతము- కనుక నా యాచారమునే అన్ని మతములవారు నాచరించుచున్నారు.

ఈలాటి స్వల్పవిషయములనేమతగ్రంథమైనను బోధించెనేమోపరిశీలింపుడు.

ప్రమా: దక్షిణే నాన్న మద్యతే. (కృ. య - బ్రా 5 - 3 - 2)

ప్రశ్న:- మానవులవలె హస్తములు గల జీవ జంతువులు మరి యేవైనమ గలవా?

నమా:- మానవులవలె హస్తములతో నాదాన ప్రదానములు (ఇచ్చి పుచ్చుకొనుట) చేయగల జంతువులు మరి రెండు మాత్రమే కలవు. అవి వానరకుంజరములు. ఈవేదాధారము ననుసరించియే 'నర' వానర, కుంజరములను లోకోక్తి ప్రచారమునకువచ్చినది.

ప్రమా: త్రయః పశూనాగ్ హస్తా దానాః పురుషో హస్తి మర్కటః॥ (కృ. య - బ్రా 6.4 - 5)

ప్రశ్న:- బొలురకు అక్షరాభ్యాన మెప్పుడు చేయవలెను?

నమా:- సాధారణముగా లోకములో నయిదవ సంవత్సరమున నాకర్మ చేయుదురు. కొందరునాలుగునవత్సరములును నాలుగు మానములును గతింపగా నాల్గవ దినమునందే మంచి చెడ్డలతో నిమిత్తము లేకుండగా చేయు నాచారము కలదు. కారణ మేమనగా గాయిత్రీ ఛందస్సు మొదట 'చతురక్షర'గనే యుండి పిమ్మట త్రిష్టుబ్జగతీ ఛందస్సుల నుండి రెండేసి యక్షరములు గ్రహించి 'అష్టాక్షర'యైనది. దాని పూర్వరూపమును సూచించుచు తత్సమ్మితముగనే నాల్గవ సంఖ్య పరిగ్రహింపబడుటకు కారణము.

ప్రమా: గాయత్ర్యుదపతచ్చతురక్షరానతీ.... సా సోమంచాహర చ్చత్వారి చాక్షరాణి: సా ష్టాక్షరా నమ పద్యత. (కృ. య. బ్రా - 6 - 6 -)

ప్రశ్న:- ఉపనయనమునవర్ణత్రయమునకును. 8 - 11 - 12 సంవత్సరములు క్రమముగా వయస్సును నిర్ణయించుటకు కారణమేమి?

నమా: వర్ణత్రయమునకును గాయత్రీ త్రిష్టుబ్జగతీ ఛందస్సులు స్వీయ చ్ఛందస్సులుగా నిర్ణయింపబడుటచే నాఛందముల అక్షరసంఖ్యననుసరించి వారి యుపనయన సంవత్సరములు నిర్ణయింపబడినవి. అష్టాక్షరా గాయత్రీ ఏకదశ క్షరాత్రిష్టుప్ - ద్వాదశాక్షరాజగతి॥ (కృ- య. సంహిత 6-1-6).

గాయిత్రీ ఛందా వై బ్రాహ్మణః. త్రిష్టు ప్చ్ఛందావై రాజన్యఃజగచ్ఛందావై వైశ్యః॥ (కృ. య. బ్రా.)

ప్రశ్న:- ఉపనయనానంతరము వటువు కర్తవ్యమేమి?

నమా:- భిక్షాచరణము చేయుచు గురుకులమునవిద్యాభ్యానముచేయుట వారికర్తవ్యము. ఉపనయనానంతరము ఆచార్యుడు (తండ్రి) ఇదే విషయమును వానికి ఉపదేశించును.

ప్రమా: భిక్షాచర్యం చరాచార్యాధీనోభవ. (ద్వితీయ మంత్ర ప్రశ్న)

ప్రశ్న:- భిక్షాచరణములో నినియమములేవి?

భిక్షార్థమై వెడలిన వర్ణత్రయము వారును, బైక్యము నీవిధముగా యాచింపవలెను.

బ్రాహ్మణ వటువు "భవతి! భిక్షాం దేహి" యనవలెను. క్షత్రియ వటువు భిక్షాంభవతి! దేహి, యనవలెను. వైశ్య వటువు భిక్షాందేహిభవతి; యనవలెను ఇట్లుచ్చరించిన భిక్షావచనములోనే ఆ గృహిణి వటువుని జాతిని పరిగ్రహించి పరివేషించును.

దీనినే మధుకతవృత్తి యందురు. మధుమక్షికము ప్రతిపుష్పమునుండియు మకరందమును వలెనే వటువు ప్రతి గృహము నుండి భైక్యము సంపాదించును గాన దానికా నామము సార్థకమైనది.

మధుమక్షికము వేర్వేరుపుష్పముల నుండి పుష్పరసమును గ్రహించినట్లే వటువు వేర్వేరు గురువుల నుండి విద్యాసారమును గ్రహించుననియును వచించుచు దానినేమధుకతవృత్తియందురు కొందరు. ఇదియే వికృతి నందు "మా ధూ (భ్రో) కర" మనియును "మాధవ కబళ" మనియును పిలువబడుచున్నది.

ప్రమా: భవత్పూర్వ యాచ్బ్రాహ్మణోభిక్షేత, భవన్మధ్య యా రాజన్యః. భవదంత్య యా వైశ్యః. అ. గృహ్య సూత్రం. (నశేషము.)

అమెరికన్ సమాజంలో నీగ్రోల ప్రతిపత్తి

(గోలకొండ పత్రికకు ప్రత్యేకం)

1958వ సంవత్సరంలో అమెరికాలో నీగ్రోల అభివృద్ధికి ఫెడరల్ ప్రభుత్వమూ, పలు రాష్ట్ర ప్రభుత్వాలూ, చర్చిలు, అనధికార స్వచ్ఛంద సేవాసంస్థలు, పౌరులు పాఠశాల వేర్పాటు విధానాన్ని రూపుమాపటానికి విస్తృతమైన కృషి జరిపినవి.

ఈ భేదాలు తీవ్రంగా నాటుకొని ఉన్న దక్షిణాది రాష్ట్రాలలో అనేక మంది మితవాదులు చట్టానికి అనుగుణంగా వ్యవహరించే విషయంలో కృషి సాగించారు.

ప్రభుత్వ పాఠశాలల వేర్పాటును 1954లో సుప్రీమ్‌కోర్టు నిషేధించటానికి ముందు అమెరికాలో 48 రాష్ట్రాలకుగాను 17 రాష్ట్రాలలో మాత్రమే నీగోలకు, తెల్లజాతివారికి విడివిడిగా పాఠశాలలు ఉండాలనే శాసనాలు అమలులో ఉన్నవి.

ప్రాథమిక పాఠశాలలలో ఈభేదం తొలగించే విషయంలో ఈ 17 రాష్ట్రాలలోనూ 10 రాష్ట్రాలలో ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా అభివృద్ధి సాధించటం జరిగింది. 1958 సంవత్సరంలో ఈవిధమైన అభివృద్ధి ఇంకా 34 విద్యామండలాలలో కొనసాగింది.

ఈ మండలాలలో విడివిడి పాఠశాల మండలాలు సంలీనం చెందినవి. తత్ఫలితంగా 25, 117 మంది నీగో విద్యార్థులు శ్వేత విద్యార్థులతో తొలిసారిగా కలసికూర్చుని చదువులు సాగించారు. ఈ 34 మిశ్రమ పాఠశాలల మండలాలు మొత్తం 790 అయినవి. ఇందులో 8 మండలాలు లిటిల్ రాక్ రాజధాని నగరమైన అర్కన్సాస్‌కు చెందినవి.

తతిమ్మా 7 రాష్ట్రాలలోనూ - వర్జీనియా, అలబామా, మిసిసిపి, దక్షిణ కెరొలీనా, జార్జియా, ఫ్లారిడా, మూసియానా - నీగ్రో, శ్వేతవిద్యార్థులు విడివిడి పాఠశాలలకుపోతున్నారు. అయితే 1958 లో వీటిలో రెండు రాష్ట్రాల ఉన్నత విద్యాలయాలలో ఒక ముఖ్యమైన మార్పు కనపడింది ఫ్లారిడా యూనివర్సిటీ న్యాయశాస్త్ర పాఠశాలలో తొలిసారిగా ఒక నీగో విద్యార్థికి ప్రవేశం యిచ్చారు. లూసియానా స్టేట్ యూనివర్సిటీ న్యూఓర్లీన్స్ ప్రాంచిలో 58 మంది నీగో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రవేశం లభించింది. ఇంతకుముందే నీగోలకు ప్రవేశమిచ్చిన వర్జీనియా స్టేట్ యూనివర్సిటీతో - ఈ ఏడు రాష్ట్రాలలోనూ మూడు రాష్ట్రాలలో ఉన్నత విద్యాలయాలలో ఈ భేదాన్ని తొలగించటం జరిగింది.

తతిమ్మా నాలుగు రాష్ట్రాలలోనూ నీగో, శ్వేత విద్యార్థుల పాఠశాలల సంలీనానికి జనాభిప్రాయం ప్రతికూలంగాఉన్నది. అయితే 1958లో జరిగిన రెండు సంఘటనలు దక్షిణాదివాసులలో అధిక సంఖ్యలో పరిస్థితుల గురించి పునరాలోచన గావించుకోటానికి అవకాశం కలిగింది. ఈ రెండు సంఘటనలలో మొదటిది సుప్రీంకోర్టు సెప్టెంబరులో యిచ్చిన అపూర్వమైన తీర్పు. లిటిల్‌రాక్ సెంట్రల్ హైస్కూల్లో నీగో, శ్వేత విద్యార్థులు కలిసి కూర్చోవాలనీ, దాన్ని తప్పించుకోటానికి వేసే పథకాలు చట్ట విరుద్ధమనీ ప్రకటిస్తూ సుప్రీమ్ కోర్టు తాకీదులిచ్చింది. రెండవది- మొదటి దాని ఫలితంగా- వర్జీనియా, అర్కన్సాస్ రాష్ట్ర చట్టాల ననుసరించి పాఠశాలలో కలిసి కూర్చోటాన్ని నిరోధించే నిమిత్తం 13 ప్రభుత్వ శ్వేత విద్యార్థుల పాఠశాలను మూసివేయటం.

దానితో దక్షిణాదిన మిత భావాలు గలవారు యిందుకు రెండు మార్గాంతరాలను చెప్పారు. ఫెడరల్ శాసనాన్ని అమోదించటం-లేదా పబ్లిక్ పాఠశాలలను వదులుకోవటం. ఫెడరల్ శాసనాన్ని గౌరవిస్తామని వాళ్లు ప్రకటించారు. అయితే వీరి ఈ అభిప్రాయం పట్ల దక్షిణాదివారు అధిక సంఖ్యాకులు విముఖత ప్రదర్శించారు. తత్ఫలితంగా భవిష్యత్తులో ఎక్కువ పాఠశాలలు మూసివేయబడవచ్చును. అయినప్పటికీ అధునాతన భావాలు గల వారి దృక్పథానికి "మొదటి సుప్రీమ్ కోర్టు తీర్పు యిచ్చినదాదిగా, యెప్పుడూ లేనంత పట్టు ఇప్పుడు చిక్కింది" అని ఉత్తర కెరొలీనా విద్యా, సాంఘిక శాస్త్రవేత్త మెరియన్ ఏ. రైట్ అన్నాడు. ఇందుకు పలు నిదర్శనాలున్నవి.

చట్టం పట్ల సహనం, అవగాహన, ఆమోద ధోరణిఉండాలనే వాదంపై 1957 లో అట్లాంటాలో 80 మంది మినిస్టర్లుసంతకాలు చేశారు. 1958లో 309 మంది అదేవిధంగా చేశారు. అట్లాంటా (దక్షిణాదిన ఒక పెద్ద ఆర్థిక ప్రభుత్వ వ్యవహారాల కేంద్రం) లోకూడా సిటీ లెజిస్లేటివ్ డెలిగేషన్ మేయరు, సభ్యులు, రాష్ట్ర వ్యాపిత ప్రాతిపదికను "మూక ఉమ్మడి ప్రతిఘటన" కాక "స్థానికంగా ఎవరికి ఇష్టం వచ్చినరీతిగా వాళ్లు నిర్ణయం చేసుకొనే" పద్ధతిఉండాలన్నారు. ఈ ధోరణిని అట్లాంటా పత్రికలు బలపరిచినవి.

వర్ణభేదం తీవ్రరూపం దాల్చిన లిటిల్‌రాక్‌లో 63 మంది లాయర్లు నగరంలో జరిగిన జనవాత్య సేకరణలో పాఠశాలల సంలీనానికి అనుకూలంగా వోటు చేయవలసిందిగా కోరుతూ ఒక ప్రకటనచేశారు. అవిధముగా మూడోవంతు వోటర్లు వోటు చేశారు. కొత్తస్కూలు బోర్డుకు ఇటీవల జరిగిన ఎన్నికలలో మితవాదులు నగం స్థానాలు గెలుచుకున్నారు.

పబ్లిక్ పాఠశాలలను తెరచి ఉంచవలసిందిగానూ, మూసివేసిన వాటిని తిరిగి తెరవవలసిందిగానూ వర్జీనియాలో తలిదండ్రులు, ఉపాధ్యాయులు తమ రాష్ట్ర స్థానిక సంస్థల ద్వారా తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఫెయిర్‌ఫాక్స్ నార్థన్ కౌంటిలోని స్కూల్ యునైటెడ్ చర్చి కౌన్సిల్ "వర్జీనియాలో పబ్లిక్ పాఠశాలల నిర్వహణ బాధ్యత న్యాయస్థానాలది మాత్రమేకాదు, కామన్వెల్తులోని యావన్మంది బాధ్యత" అని వర్జీనియా గవర్నరుకు వ్రాసింది.

1958 అక్టోబరు 15వ తేదినాటికి 4 వర్జీనియా దినపత్రికలు "మూకపుమ్మడి శాసన ధిక్కారాన్ని బలపరచే విధానానికి స్వస్తిచెప్పినవి- మరునటి మాసంలో వర్జీనియా గవర్నరు కావాలనే చట్టాలపట్ల విశ్వాసాన్ని ప్రకటించటానికి వర్జీనియా బాప్టిస్టు మినిస్టర్లు నిరాకరించారు. రాష్ట్రప్రభుత్వ విధానాన్ని బలపరిచే రెండు రిచ్‌మండ్ పత్రికల సంపాదకీయ విధానంలో మార్పువచ్చింది. పాఠశాలల సంలీనాన్ని నిరోధించే వర్జీనియా శాసనాలను కోర్టులు రద్దుపథచినట్లయితే కొత్తపథకాన్ని రూపొందించటానికి ఒక కమీషన్‌ను నియమిస్తానని గవర్నరు ప్రకటించాడు. ఈ కల్లోల ఫలితంగా ధోరణిలో మార్పురావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఫెడరల్ ప్రభుత్వ చర్యలు

సుప్రీమ్‌కోర్టు సెప్టెంబరులో లిటిల్ రాక్ వ్యవహారంలో ఇచ్చిన రూలింగ్ కాక, రంగుజాతి ప్రజల పురోభివృద్ధి జాతీయసంస్థ రాష్ట్రశాఖ తన సభ్యత్వ జాబితాను వెల్లడించటానికి నిరాకరించినందుకు రాష్ట్రశాసనం ప్రకారం కోర్టు ధిక్కరణ నేరంక్రింద అలబామా కోర్టు విధించిన పెద్ద జరిమానాను 1958 జూన్‌లో సుప్రీమ్‌కోర్టు కొట్టివేసింది. ఈ రంగుజాతుల సంస్థను బలహీనపరచే నిమిత్తం తతిమ్మా రాష్ట్రాలుకూడా అదేవిధమైన శాసనాలు చేసినవి. ఈ సుప్రీమ్ కోర్టు రూలింగ్ అన్ని శాసనాలకూ వర్తిస్తుంది.

అటలలో రంగు భేదాన్ని పాటించే ఒక లూసియానా చట్టాన్నికూడా, ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ఫెడరల్ అపీలు కోర్టు రాజ్యాంగ విరుద్ధమని నవంబరు మాసాంతంలో రూలింగ్ ఇచ్చింది.

1958 శరదృతువులో ఫెడరల్ ప్రభుత్వం పౌరన్యత్వాలను మరింత పటిష్ఠం చేసే చర్యలు తీసుకున్నది. సెప్టెంబరులో లిటిల్‌రాక్ వ్యవహారాన్ని గురించి ప్రభుత్వన్యాయశాఖ సుప్రీమ్ కోర్టుకు ఒక ఘాటైన విజ్ఞప్తి సమర్పించింది. పౌరసత్వాల జాతీయ సభ వార్షిక సమావేశంలో అమెరికా అటార్నీ జనరల్ ప్రసంగిస్తూ, వర్ణ బేధం కావాలనేవారు సుప్రీమ్ కోర్టును ధిక్కరించజాలరు అని వక్కాణించారు. "ఒక జాతిగా మనం వర్ణ మత భేదాలను పాటించకుండా ప్రతి పౌరుడూ చట్ట సమ్మతమైన హక్కులను స్వేచ్ఛగా అనుభవించటానికి, యావన్మందికీ శాసన రీత్యా పూర్తి రక్షణలు కలిగించటానికి అన్ని చర్యలూ

బృహత్కథ :

పురస్కారము

మూలం : శ్రీ జయశంకర ప్రసాదు

అనుకథనం : శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ

(ప్రజాతంత్ర వ్యవస్థలో సమాజంపట్ల వ్యక్తియొక్క బాధ్యత లెట్టివో నిరూపించడం ఈకథలోని అంతర్యం. కథానాయిక 'మధూలిక' తనయావదాస్తినీ ప్రభుత్వానికి పరిహారం తీసికొనకుండా క్షైం కర్యం చేస్తుంది. మానవధర్మము ప్రకారమామెకు కూడ ఒక ప్రియుడు సమకూడేడు. అతనినామె గాఢంగా ప్రేమించింది. కాని- దేశంకోసం తన ప్రియుణ్ణీ తననూకూడా బలిదానం చేసిందామె. ఎంతవిచిత్రమైన దేశభక్తి! ఎంత విచిత్రపు ప్రణయం! ఎంతటి త్యాగం! ఇక చదవండి)

నగము ప్రకారము స్వర్ణముద్రలతో నిండిన పళ్ళెరమును మధూలికకు బహూకరించినాడు. అది ప్రభుత్వము నుండి పొలము గల వారలకులభించు పురస్కారము. మధూలిక నవినయముగ పళ్ళెరము నందుకొని విధేయతా సూచకముగా నా పురస్కారము శిరమున నిడికొనినది. కాని- వెనువెంటనే యందలి బంగరు నాణెములను మురల మహారాజునకే యర్పించు నుద్దేశముతో జలజలరాల్చి ప్రభుని పాదముల నంటునటులు విరజిమ్మినది. ఆసమయమున మధూలికయొక్క- యార్జవాల మహిమను చూచి జనులాశ్చర్యపడిరి. ప్రభునిభృకుటి నిటల తటమున నటించినది.

"మహాప్రభూ, ఇది మా పితృపైతామహమైన భూమి. దీనిని విక్రయించుట నాకాత్మద్రోహము వంటిది.! అందువలననే ఈభూమికై తామొసగు విరాళమును స్వీకరించుట నాసామర్థ్యమున కతీతమైన పని. ప్రభువులవ్యథా భావింపరు గాక!" అని మధూలిక నమ్రయై నివేదించెను.

మహారాజేదో ప్రత్యుత్తర మీయబోవుచుండగనే వృద్ధమంత్రి తీవ్ర స్వరమున నిట్లనెను. "పిచ్చిపిల్లా!ఏమి నీపెంకితనము! నీదర్మ రాజాజ్ఞ గ్రహమును తిరస్కరించుచున్నదని తెలియవా? పైగా ప్రభుత్వమిచ్చిన విరాళము నీభూమి విలువకు నాలుగు రెట్లు! ఇంతమూల్యము నొసగి- ప్రభుత్వము చేకొన్న క్షేత్రమునందే ఈ యుత్సవమును జరుపుట మన రాజ్యాంగమున నునిశ్చితమైన నియమము! ఇంతధనము నెట్లు భద్రపరచుకొందునని భయపడబోకు! నేటినుండి నికును-నీధనమునకును ప్రభుత్వము రక్షణ చేకూర్చును! రాజ్యాంగమునుండి వలయ రక్షణనొందుటకు నీ కిటుపైన సంపూర్ణాధికారమున్నది!"

"రాజ్యాంగమునుండి రక్షణ నొందుటకు ప్రతియొక్కరికిని ఎల్లప్పుడును, సమానాధికారమే కదా మంత్రివర్యా! కాని... ఒక్కమనవి. సమాజమునకొరకై-నమాజమునకు ప్రతినిధియైన మహారాజు కొరకై- నాభూమి సమర్పించుట కింతకు ముందుగాని, ఇప్పుడుగాని, నాకేయభ్యంతరమును లేదు. మరియొన్నదును ఉండబోదు- విను ను...ప్రభువులనుండి నాపొలమునకై- ఎంతటి మూల్యము లభించినను తీసికొనజాలను..." అని మధూలిక యన్నదే తరువాయి పలికెను.

మహారాజామె ప్రసంగమున కాశ్చర్య ముద్రితాననుడై 'ఈమె యెవతెయ' నంకేతమొనర్చగా మరియొక యమాత్యుడిట్లనెను. "దేవా! బారణాసి యుద్ధమున నసాధారణ శౌర్యము జూపి వీరస్వర్గమునందిన సింహమిత్రుని ఏకైక పుత్రిక యీ కన్య!" మధూలిక.

"ఆ! సింహమిత్రుని కొమరితయా ఏమి? మగధ, రాజ్యముతోడి పోరాటమున మనకోసల రాజ్యపు పరువు ప్రతిష్ఠలను నిలుపుటకై ప్రాణము లొడ్డిన సింహమిత్రుని దుహితయా యీకన్య?"

"అవును మహారాజా!" అని మంత్రి సమాధానమిచ్చెను." విను చో ...మంత్రివర్యా! ఈ యుత్సవమున ...మనము పాటింపవలసిన పరంపరాను గతమైన నియమము నొక్కసారి మరల వినుపింపుడు!"

"ప్రభూ! నియమము చాల సాధారణమైనది. ఏటేట నీయుత్సవమునకై మనరాజ్యనభచే నొక చక్కని పొలమెన్నిక చేయబడును. సంప్రదాయానుసారముగా నాపొలమును మహారాజు హలము పట్టి దున్ని విత్తులు జల్లును. పిమ్మట ఇంద్రపూజ కొలది నిమిషములు. ఏభూమియందు వ్రతముజరుగునో- ఆపొలముగల వారలకు మూల్యము రొక్కరూపమున చెల్లింప బడును. అట్టి మూల్యము సాధారణముగ క్షేత్రమూల్యమునకు నాలుగు రెట్లుండును. నిజముగ నట్లు చెల్లింప బడునది మూల్యమే కాదు!పురస్కారము (నాలుగురెట్లు) ఆభూమి ఆనాటి నుండియు రాజ క్షేత్రమును మాన్యత నొందును!" అంతయు వినిన మహారాజు మనము నెన్నో యోదనలు (బయలుదేరి) కలవర పరచెను. ఆయనకప్పుడు విశ్రాంతి యత్యంతావశ్యకము (గనుండెను) కొలదిక్షణములు మౌనముగా గడపిన పిమ్మట జయజయ నినాదములతో నానదస్సు ముగిసెను.

వచ్చినవారందరును శిబిరము లందు ప్రవేశించిరి. మధూలిక ప్రమాత మెవ్వరికిని కంటబడక కొంటరిగ నుండెను. ఆకసమునందలమికొని తిరుగాడుచున్న విసిలపేఘపంక్తులనుండి దేవదుందుభుల గంభీర ఘోషలో యనునట్టు లుగనులు వినసైనవి. ఆయుషాశాలను నతూర్పు దెనకుండి యొక మేఘము శూన్యప్రదేశమున ననోదితుడగు దినాకరుడోయనునట్లొక స్వర్ణపురుషుడు దృశ్యమానుడయ్యెను. ఆ స్వర్ణపురుషుడు వయసిండుమన్నట్టి మగధ మహారాజు. ఆయన దెనుకవచ్చు పరివారముతో పర్వతముల దరినున్న నమతల ప్రదేశము నిండియుండెను. రాజపురుషుల రాకచే నాప్రదేశము సువాసనల మయమయ్యెను.

జనసమూహము జయఘోషము లొనర్చుచు పుళోగమించుచుండెను. కోసల నరేంద్రుడధిష్ఠించిన మదగజేంద్రునకిరువైపులను వచ్చుచున్న దాసులు, పైతెత్తి వినరుచున్న చామరముల నమదాయమున్నతమై స్పష్టముగా గోచరింపసాగెను. ప్రభాతహేమకిరణాను రంజితములైన హిమబిందువులు, స్వర్ణమల్లికల పోలె జిల్లుగా కురిసినవి. ప్రజలామంగళ నూతనకు హర్షధ్వానముల నొనర్ప సాగిరి.రథికులును అశ్వికులును భారులు తీరి వచ్చుచుండిరి. దర్శకులు దారి పొడవునను కలియుచు సంఖ్యను పెంచుచుండిరి.

కడకు గమ్యస్థానము చేరగనే గజరాజు ముందటి మోకాళ్ళను నేలపై నానియుండగా మహారాజు అంబారి నుండి దిగెను. తోడన కొందరు కన్యకామణులును, మహిళామతల్లులును, రసాల పల్లవ నుభోభితములగు కలశములను, కుంకుమ పుష్పభూషణాదులగువళ్ళెరములందిడుకొని మంగళగానము లొనర్చుచు ముందడుగిడిరి. వారి దెనుక రాజు.....!

మహారాజు ముఖమునుండి మధురసుందరహాసములు వెలువడుచుండెను. అచ్చటనున్న స్వర్ణమయమైనహలము బలిష్ఠములైన వృషభములతో సిద్ధముగనుండెను. మంగళ వాద్యములు మ్రోగుచుండగా మహారాజా హలమును చేబూని, ఇలాతలమునుదున్నుట మొదలిడగనే కన్యకామణులు పూలవానలను కురిపించిరి.

ఆనాడు జరుగునట్టి ఇంద్రపూజా మహోత్సవము కోసల దేశమునకు జాతీయ పర్వదినము. ప్రతి వత్సరమును ఆదినమున మహారాజు నాగలి పట్టి నేలనుదున్ని ఇంద్రపూజ నొనర్చును.

తదనంతరమచ్చటనే నగరనివాసులుల్లాస విలాసములతో పండుగ జరుపుకొందురు. ఏటేట మహావైభవమున జరుగునట్టి యీ యుత్సవంలో పాల్గొనుటకై యన్యరాజ్యములనుండి కూడ రాజకుమారులును, ఉన్నతోద్యోగులును,వచ్చుచుందురు. ఆయేట వచ్చిన యన్యదేశీయులలో మగధ దేశపు రాజకుమారుడగు అరుణుడు ప్రముఖుడు.

మహారాజు నేలను దున్నుట ముగించినాడు. 'మధూలిక' యొక పళ్ళెరమును చేతితో ముందు కందించగా మహారాజందలి విత్తనముల చల్లుచుండెను.

ఆ పొలము మధూలిక పిత్రార్జితమైన యాస్తి ఆ సంవత్సరమున నదికృషి దినోత్సవమునకై యెన్నుకొనబడుటచే మహారాజు చెంతనుండి విత్తనములనందించు గౌరవము మధూలికకు లభించినది.

మధూలిక యవివాహిత. కుమారి. ఆమె మేనిపై నట్టవలాడుచు జిలుగు కాశేయము, సుశోభితమగుచుండెను. మధ్యమధ్య నామె కాశేయ వసనమును, శిరముపై నల్లలాడు దిమరజాలమును, సవరించుకొనును. ఆకృషికబాలిక యొక్క ముఖకమలము సుందిక్రమజలక్షణములు జలజలరాలుచుండెను. ఆమె యధరమందలి మందహాసములనుండి స్వీయ లజ్జాగౌరవములు ప్రకటితములగుచుండెను. వచ్చిన జనసమూహమంతయు మహారాజు పొలమును దున్నుట- మధూలిక విత్తనములనందించుట- రాజు విత్తనములు చల్లుట- మొదలగు కార్యముల నత్యంత కుతూహలముతో దిలకించుచుండిరి. అచ్చటనున్న అరుణకుమారుని దృష్టిమాత్రం సంపూర్ణముగ మధూలికపైనే కేంద్రీకృతమయ్యెను. "ఆహా! ఎంతటి సౌందర్యము! ఎంతటి మనోహర మీకన్యాకామణి ముఖకమలము!" అనుకొనుచు విస్మయ కుతూహలచేతస్కుడై అరుణుడామె వంకనే దూచుచుండెను.

ఉత్సవమున ప్రధాన కృత్యము సమాప్తమైనది. మహారాజు లాంఛనము ప్రకారము స్వర్ణముద్రలతో నిండిన పళ్ళెరమును మధూలికకు బహూకరించినాడు. అది ప్రభుత్వము నుండి పొలము గల వారలకులభించు పురస్కారము. మధూలిక నవినయముగ పళ్ళెరము నందుకొని విధేయతా సూచకముగా నా పురస్కారము శిరమున నిడికొనినది. కానిదెనువెంటనే యందలి బంగరు నాణెములను మురల మహారాజునకే యర్పించు నుద్దేశముతో జలజలరాల్చి ప్రభుని పాదముల నంటునటులు విరజిమ్మినది. ఆసమయమున మధూలికయొక్క- యార్జవాల మహిమను చూచి జనులాశ్చర్యపడిరి. ప్రభునిభృకుటి నిటల తటమున నటించినది.

"మహాప్రభూ, ఇది మా పితృపైతామహమైన భూమి. దీనిని విక్రయించుట నాకాత్మద్రోహము వంటిది.! అందువలననే ఈభూమికై తామొసగు విరాళమును స్వీకరించుట నాసామర్థ్యమున కతీతమైన పని. ప్రభువులవ్యథా భావింపరు గాక!" అని మధూలిక నమ్రయై నివేదించెను.

మహారాజేదో ప్రత్యుత్తర మీయబోవుచుండగనే వృద్ధమంత్రి తీవ్ర స్వరమున నిట్లనెను. "పిచ్చిపిల్లా!ఏమి నీపెంకితనము! నీదర్మ రాజాజ్ఞ గ్రహమును తిరస్కరించుచున్నదని తెలియవా? పైగా ప్రభుత్వమిచ్చిన విరాళము నీభూమి విలువకు నాలుగు రెట్లు! ఇంతమూల్యము నొసగి- ప్రభుత్వము చేకొన్న క్షేత్రమునందే ఈ యుత్సవమును జరుపుట మన రాజ్యాంగమున నునిశ్చితమైన నియమము! ఇంతధనము నెట్లు భద్రపరచుకొందునని భయపడబోకు! నేటినుండి నికును-నీధనమునకును ప్రభుత్వము రక్షణ చేకూర్చును! రాజ్యాంగమునుండి వలయ రక్షణనొందుటకు నీ కిటుపైన సంపూర్ణాధికారమున్నది!"

"రాజ్యాంగమునుండి రక్షణ నొందుటకు ప్రతియొక్కరికిని ఎల్లప్పుడును, సమానాధికారమే కదా మంత్రివర్యా! కాని... ఒక్కమనవి. సమాజమునకొరకై-నమాజమునకు ప్రతినిధియైన మహారాజు కొరకై- నాభూమి సమర్పించుట కింతకు ముందుగాని, ఇప్పుడుగాని, నాకేయభ్యంతరమును లేదు. మరియొన్నదును ఉండబోదు- విను ను...ప్రభువులనుండి నాపొలమునకై- ఎంతటి మూల్యము లభించినను తీసికొనజాలను..." అని మధూలిక యన్నదే తరువాయి పలికెను.

మహారాజామె ప్రసంగమున కాశ్చర్య ముద్రితాననుడై 'ఈమె యెవతెయ' నంకేతమొనర్చగా మరియొక యమాత్యుడిట్లనెను. "దేవా! బారణాసి యుద్ధమున నసాధారణ శౌర్యము జూపి వీరస్వర్గమునందిన సింహమిత్రుని ఏకైక పుత్రిక యీ కన్య!" మధూలిక.

"ఆ! సింహమిత్రుని కొమరితయా ఏమి? మగధ, రాజ్యముతోడి పోరాటమున మనకోసల రాజ్యపు పరువు ప్రతిష్ఠలను నిలుపుటకై ప్రాణము లొడ్డిన సింహమిత్రుని దుహితయా యీకన్య?"

"అవును మహారాజా!" అని మంత్రి సమాధానమిచ్చెను." విను చో ...మంత్రివర్యా! ఈ యుత్సవమున ...మనము పాటింపవలసిన పరంపరాను గతమైన నియమము నొక్కసారి మరల వినుపింపుడు!"

"ప్రభూ! నియమము చాల సాధారణమైనది. ఏటేట నీయుత్సవమునకై మనరాజ్యనభచే నొక చక్కని పొలమెన్నిక చేయబడును. సంప్రదాయానుసారముగా నాపొలమును మహారాజు హలము పట్టి దున్ని విత్తులు జల్లును. పిమ్మట ఇంద్రపూజ కొలది నిమిషములు. ఏభూమియందు వ్రతముజరుగునో- ఆపొలముగల వారలకు మూల్యము రొక్కరూపమున చెల్లింప బడును. అట్టి మూల్యము సాధారణముగ క్షేత్రమూల్యమునకు నాలుగు రెట్లుండును. నిజముగ నట్లు చెల్లింప బడునది మూల్యమే కాదు!పురస్కారము (నాలుగురెట్లు) ఆభూమి ఆనాటి నుండియు రాజ క్షేత్రమును మాన్యత నొందును!" అంతయు వినిన మహారాజు మనము నెన్నో యోదనలు (బయలుదేరి) కలవర పరచెను. ఆయనకప్పుడు విశ్రాంతి యత్యంతావశ్యకము (గనుండెను) కొలదిక్షణములు మౌనముగా గడపిన పిమ్మట జయజయ నినాదములతో నానదస్సు ముగిసెను.

వచ్చినవారందరును శిబిరములందు ప్రవేశించిరి. మధూలిక ప్రమాత మెవ్వరికిని కంటబడక కొంటరిగ పోయి తన పొలమున కావలి గట్టున నున్న వృక్షముకడ కరిగి యచ్చట హరితపత్ర స్నిగ్ధచ్ఛాయలందు విశ్రమించెను.

నాటిరాత్రివేళ యుత్సవమునకు కొలదిగ విశ్రామము కలిగెను. ఆరాత్రి జరుగుచున్న మహోత్సవమున పాలుగొననివారే లిరువురు. మొదటివ్యక్తి మధూలిక. రెండవ వ్యక్తి మగధరాజ కుమారుడగు అరుణుడు. ఆతడు కంటికి నిదురలేక రాత్రియంతయును నిజశిబిరమున జాగరణ మొనర్చుచుండెను. తెల్లవారుజామయ్యెను. తూర్పున నుదయించు బాలారుణుని వోలె యాతని కన్నులు రక్తరాగమును వహించి యుండెను. అతని యెదుటనున్న కపోతము రెక్కలు విప్పి రెపరెప కొట్టుకొనుచు నటునిటు నెగురసాగెను అరుణుని హృదయమున కాకపోత విహారములనుండి, యేదియో మౌన సంకేతము వచేవదే యందుచుండెను. ఆతడు తటాలున లేచి ద్వారమున నున్న యశ్వమునధిరోహించెను. క్షణమాత్రమున నా యశ్వము రాజద్వారమును చేరెను.అచ్చటి రక్షక గణములప్పటికి కనికిపాటులలో నుండి- గుఱ్ఱపు గిట్టల చప్పుడు విని యదబుకొంది లేచి ఖడ్గములను పైకి తీసి ఝళిపించిరి. అరుణ కుమారుని యశ్వము శరవేగమున (పోవుచు) వారల కనుచూపుల కందకుండపోయెను. ప్రభాత పవనములలో పులకితమగుచు,అధవశాశ్వము తుదకు ఇంద్రపూజ జరిగిన క్షేత్రమ చుట్టును తిరిగి మధూలిక ఏకాంతముగ నిద్రానుభవము ననుభవించుచున్నచోటనే యాగెను. అరుణ కుమారుడచ్చట దిగి ఆ జవ్వనిని తదేక దృష్టితో చూచుచు, అశ్వమును మౌనముగ నుండుమని సంకేతమొనర్చినాడు.

ఇంతలో కోయిలలు కోలాహలమొనర్చుచు "నిదురించుచున్న సుందరి యందములపై దృష్టి పాతమొనర్చు ధృష్టుడవు నీవెవ్వరవయ్యా! జాగ్రత" అని హెచ్చరికల నొనర్చెను. ఆధ్వనులకు మెలకువ నొంది మధూలిక కండ్లు తెరచి ఎదుటనున్న యపరిచిత యువకుని చూచి లేచి సంకుచిత యగుచు, తత్తర పాటుతో నచటనే కూరుచునెను. అరుణుడామె నిట్లు తొలిసారిగా వలుకరించినాడు.

"శోభనమయా, నీవేకదా నిన్నటి యుత్సవమునకు నా యకత్వము వహించినది?"

ఆ...! ఉత్సవమా? ఉత్సవమేయైనది! అందులకేమందురు?

"నిన్నటి ఆ సన్నివేశము...?

"భద్రా మిమ్ములనింకను నిన్నటి స్వప్నమే వేధించుచున్న దేలనో? మహాశయా, బహుశః ఈసమయమున కూడ నన్నొకింత విశ్రాంతి నొందనీయకుండ జేయుట తమ యభీష్టమా?" "కాదు. దేవీ! నా హృదయము మీ...ఆ...దివ్యకాంతికి భక్తి భావపూరితమై..."

"ఆ! నిన్నటి నాయభినయమునకు! కృత్రిమ నటనకు! మీ హృదయము నమ్మోహితమయ్యెనందురా? అపరిచిత మహాశయా! మిమ్ముల నాకర్షించుటకు నేనొక యభినేత్రిని కాను! నటినికాను! వెంటనే తమ మార్గమున తాము దయచేసి నన్నను గ్రహింతురా?"

'కాదు- దేవీ నన్ను మాటాడనిచ్చినచో...చెప్పుచున్నాను.నిన్నటి మీనరళ ప్రవర్తనమునకు, అకృత్రిమ భావములకు- నా హృదయమానందపరవశమైనది. నేను మగధ రాజకుమారుడను. అరుణనామధేయుడను. నేడు నీయను గ్రహము నర్థించుచున్నాను. హృదయ మందలి భావములను మేలి ముసుగులలో నుంచి మాటాడుట పేనరుగను! నా భావమును నుస్పష్టముగ వ్యక్తపరచితిని! నేడు నేను స్వదేశమున ద్రోహిగ పరిగణింపబడి దేశ బహిష్కృతుడనై - ఆశ్రయ యమకోరకు తిరుగాడుచు నిటకు వచ్చిన యనామకుడను! మధూలికా! నాకొకింత యాశ్రయదానము...?'

ఆరాత్రి యంధకార సమయమున మధూలిక పెదవులపై విపరీత హాసముదయించెను. 'మగధ దేశ నిర్వాసితుడైన రాకొమరున కొక కృషిక బాలికయా యాశ్రయ మొసగుట! ఇదియొక కృత్రిమ నటన! ఎంతటి వైపరీత్యమిది! ఐనను నా మనోహృదయునికి స్వాగత మిత్తును గాక.'

శీతకాలపు నిస్తబ్ధరజని. హిమకణ మయమైన వెన్నెలలో - ఎమకలు కొరికివేయునంతటి శీతలమీరంలో- శైలగహ్వర ప్రాంతమున పటవృక్షం క్రింద యాశీనులై మధూలికయును అరుణుడును సంభాషించుచుండిరి.

మధూలిక:- రాజకుమారా; మరిప్పుడు దేశ బహిష్కృతులై విపన్నావస్థయందుంటిరి. ఐనను ఇంతమంది సైనికులనేల తమతోనుంచుకొంటిరో?'

అరుణుడు: మధూ, బాహుబలము వీరులకు జీవనాధారము. నాతోనున్న వీరులందరను నాజీవన్మరణములందు భాగస్వాములు. అట్టి వీరులను నేనెట్లు వినువగలను? విడచి నేనేమి చేయగలను? ఎట్లుజీవించగలను?'

మధూలిక:- ఆ! మేము పరిశ్రమనొనర్చి జీవించుచునే యుంటిమి గదా! ఇపుడు మీరుకూడ అటులనే చేయవచ్చునుకదా?"

అరుణ:_ హా! నరే కాని, మేము చాహుబలముపై విశ్వాసము నుంచి జీవించు వీరులము కాని శ్రమజీవులం కాదు! మధూ, తలచి నన్నాకొత్తి రాజ్యమును స్థాపింప గల సామర్థ్యము నాకున్నది. తెలియునా? నేను నిరాశుడనై నా అనుచరులనేల విడువవలెను?" అనుచుండగా వరుణుని స్వరమెంకింత నంకోచంతో కంపించుచు, రాబోవు వాక్యములను నిరోధించెను.

మధూ:- నవీనరాజ్యమా? అహహా! ఎంతటి యుత్సాహ వంతులు! నూతన రాజ్యమును స్థాపించుటకు తామాలోచించిన యుపాయ మొకసారి సెలవీయుడు! నేనుకూడ కొంత నేపు కాల్పనికానందము ననుభవిస్తును".

అరుణు:_ కాల్పనికానందంకాదు మధూలికా! నిశ్చయముగ నిక్కొక రాణినిచేసి సింహాసనమున కూర్చుండబెట్టుకొందును. నరియేనా? నీవు మాత్రము పోయిన పొలముకొరకు పరితపింపకు! తెలిసినదా? ఆ మాటలువినగానే మధూలిక హృదయము ద్వంద్వభావ కోలాహలమయ మయ్యెను. ఒకవరి యామె యరణుని సాహసప్రయత్నమును తలచి భయభీతయాను. మరుక్షణమే అరుణుడు విజయమై- రాజ్యమును సంచాలన మొనర్చుచున్నట్లు మరియొక కాల్పనిక చిత్రమామె మనమున మెరయును. అతడు రాజైనచో...? రాణెట్లు కాగలదు? అందులకు యుద్ధమొనర్ప వలెను! సమరమున జయింపవలెను! అది ప్రాణములతోడికైతవము! అబ్బ! అదెంతటి భయంకర వ్యాపారము!ఇట్లామె తలపుల నుడిగాలులతో నతమతమగుచుండగా మరల యరుణుడామె వైపు ప్రశ్నార్థకముగ చూచెను ఆ చూపుతో నామె మనము నందలి యోదనలాకొంత నడలినవి. అప్రయత్నముగా నామె "రాజకుమారా! నేను... సత్యముగా ఇంతకాలమును మీ శుభముకొరకే ప్రతీక్షించు చుంటిని...' అనెను.

ఆవాక్య మరుణకుమారుని సంకోచమును నడలించినది. ఏ ప్రేరణము వలననో నాతడు నిర్భయముగ నొకయనుచిత సాహస మొనర్చెను. ఆ సాహస మా కృషిక బాలికను స్పృశించుట! అతడామె రెండు చేతులను గట్టిగ నదిమి పట్టినొక్కుచు "మధూ, నేనిన్నాళ్ళను భ్రమించి యనుభవించుచున్నది కాల్పనికానందము కాదు వాస్తవమన్నమాట! ప్రియా!నీవు నన్ను ప్రేమించుచుంటివని నేడు తెలిసికొంటిని! ఇక కాల్పనికానందమునకు స్వస్తి....హా! ధన్యుడను!"

అరుణుని హస్తస్పర్శ నామె యొడలు పులకరింప జేసినది. హృదయము ప్పొంగినది. ఆమె యరణుని కేమియు బదులుపలుకు జాలదయ్యెను. ఆమెస్థితి నరుణకుమారున కవగతమయ్యెను. చిరకాలమునకు కలసికొన్న ప్రాణ మిత్రుమువలె యతడామె చేతులను పట్టుకొని విడువక "మధూలికా, నీకై నా ప్రాణముల తిని! నేడు నేను స్వదేశమున ద్రోహిగ పరిగణింపబడి దేశ బహిష్కృతుడనై - ఆశ్రయ యమకొరకు తిరుగాడుచు నిటకు వచ్చిన యనామకుడను! మధూలికా! నాకొకింత యాశ్రయదానము...?'

ఆరాత్రి యంధకార సమయమున మధూలిక పెదవులపై విపరీత హాసముదయించెను. 'మగధ దేశ నిర్వాసితుడైన రాకొమరున కొక కృషిక బాలికయా యాశ్రయ మొసగుట! ఇదియొక కృత్రిమ నటన! ఎంతటి వైపరీత్యమిది! ఐనను నా మనోహృదయునికి స్వాగత మిత్తును గాక.'

శీతకాలపు నిస్తబ్ధరజని. హిమకణ మయమైన వెన్నెలలో - ఎమకలు కొరికివేయునంతటి శీతలమీరంలో- శైలగహ్వర ప్రాంతమున పటవృక్షం క్రింద యాశీనులై మధూలికయును అరుణుడును సంభాషించుచుండిరి.

మధూలిక:- రాజకుమారా; మరిప్పుడు దేశ బహిష్కృతులై విపన్నావస్థయందుంటిరి. ఐనను ఇంతమంది సైనికులనేల తమతోనుంచుకొంటిరో?'

అరుణుడు: మధూ, బాహుబలము వీరులకు జీవనాధారము. నాతోనున్న వీరులందరను నాజీవన్మరణములందు భాగస్వాములు. అట్టి వీరులను నేనెట్లు వినువగలను? విడచి నేనేమి చేయగలను? ఎట్లుజీవించగలను?'

మధూలిక:- ఆ! మేము పరిశ్రమనొనర్చి జీవించుచునే యుంటిమి గదా! ఇపుడు మీరుకూడ అటులనే చేయవచ్చునుకదా?"

అరుణ:_ హా! నరే కాని, మేము చాహుబలముపై విశ్వాసము నుంచి జీవించు వీరులము కాని శ్రమజీవులం కాదు! మధూ, తలచి నన్నాకొత్తి రాజ్యమును స్థాపింప గల సామర్థ్యము నాకున్నది. తెలియునా? నేను నిరాశుడనై నా అనుచరులనేల విడువవలెను?" అనుచుండగా వరుణుని స్వరమెంకింత నంకోచంతో కంపించుచు, రాబోవు వాక్యములను నిరోధించెను.

మధూ:- నవీనరాజ్యమా? అహహా! ఎంతటి యుత్సాహ వంతులు! నూతన రాజ్యమును స్థాపించుటకు తామాలోచించిన యుపాయ మొకసారి సెలవీయుడు! నేనుకూడ కొంత నేపు కాల్పనికానందము ననుభవిస్తును".

అరుణు:_ కాల్పనికానందంకాదు మధూలికా! నిశ్చయముగ నిక్కొక రాణినిచేసి సింహాసనమున కూర్చుండబెట్టుకొందును. నరియేనా? నీవు మాత్రము పోయిన పొలముకొరకు పరితపింపకు! తెలిసినదా? ఆ మాటలువినగానే మధూలిక హృదయము ద్వంద్వభావ కోలాహలమయ మయ్యెను. ఒకవరి యామె యరణుని సాహసప్రయత్నమును తలచి భయభీతయాను. మరుక్షణమే అరుణుడు విజయమై- రాజ్యమును సంచాలన మొనర్చుచున్నట్లు మరియొక కాల్పనిక చిత్రమామె మనమున మెరయును. అతడు రాజైనచో...? రాణెట్లు కాగలదు? అందులకు యుద్ధమొనర్ప వలెను! సమరమున జయింపవలెను! అది ప్రాణములతోడికైతవము! అబ్బ! అదెంతటి భయంకర వ్యాపారము!ఇట్లామె తలపుల నుడిగాలులతో నతమతమగుచుండగా మరల యరుణుడామె వైపు ప్రశ్నార్థకముగ చూచెను ఆ చూపుతో నామె మనము నందలి యోదనలాకొంత నడలినవి. అప్రయత్నముగా నామె "రాజకుమారా! నేను... సత్యముగా ఇంతకాలమును మీ శుభముకొరకే ప్రతీక్షించు చుంటిని...' అనెను.

ఆవాక్య మరుణకుమారుని సంకోచమును నడలించినది. ఏ ప్రేరణము వలననో నాతడు నిర్భయముగ నొకయనుచిత సాహస మొనర్చెను. ఆ సాహస మా కృషిక బాలికను స్పృశించుట! అతడామె రెండు చేతులను గట్టిగ నదిమి పట్టినొక్కుచు "మధూ, నేనిన్నాళ్ళను భ్రమించి యనుభవించుచున్నది కాల్పనికానందము కాదు వాస్తవమన్నమాట! ప్రియా!నీవు నన్ను ప్రేమించుచుంటివని నేడు తెలిసికొంటిని! ఇక కాల్పనికానందమునకు స్వస్తి....హా! ధన్యుడను!"

అరుణుని హస్తస్పర్శ నామె యొడలు పులకరింప జేసినది. హృదయము ప్పొంగినది. ఆమె యరణుని కేమియు బదులుపలుకు జాలదయ్యెను. ఆమెస్థితి నరుణకుమారున కవగతమయ్యెను. చిరకాలమునకు కలసికొన్న ప్రాణ మిత్రుమువలె యతడామె చేతులను పట్టుకొని విడువక "మధూలికా, నీకై నా ప్రాణముల నయినను పరిత్యజింపగలను (కూడ పణముగ నొడ్డుటకు సంసిద్ధుండను) కొలది దినములలో నేనీవీ యరుణకుమారుని నిశిత ఖడ్గపు ప్రతాపమును విందువు— పిమ్మట నీవీ కోశలరాజ్యమునకు రాణివై నింహాసనమున లంకరింపగలము. ఇది సత్యము- (కూర్చొందువు) (తెలిసినదా?) నేను..." అనుచుండగా మధూలిక మేను కంపించెను. ఆమె మౌనము వహించి ఒక యనాలోచిత స్థితిలో "మీరేమను చుంటిరి మహాశయా?" అని ప్రశ్నించెను.

"నేనన్నది సత్యము మధూలికా, జన్మతః నేను రాజపుత్రుడను. వీరుడను. ఐనను నేడు కౌందిశీకుడ నయితిని. ఈ స్థితిలో నేను జీవించ గలుగుట దుర్ఘటము- అందులకై రాజ్యము సంపాదింప వలెను. ఆ యాశయము సంపాదించుటకుపాయ మాలోచించియే యుంటిని".

"అది యెట్టిదో...".

"ఆ... మధూలికా! నీవు నవాకరిందినచో ఈ కోశల రాజ్యమునకు నేనురాజునగుదును. నీవెన్నటికైనను రాణివేకదా! మనరాజ్య సంపాదన అంత పెద్దకష్టమైన పని కాదు. మధూ; ఆనాడు నీపొలమును స్వాధీనమొనర్చుకొనగా నీవు రాజ్యాంగమును గ్రహించిన పౌరితోషికమును స్వీకరింప లేదు. అందులకప్పటి నుండియే కోశలరాజు నిన్నుగూర్చి చింతిస్తుడైనాడు- అందువలన నీ విప్పుడు శావస్తీదుర్గమునకు దక్షిణమున నున్న యడవిభూమిని నీపొలమునకు వర్యాయముగా నిప్పించుమనిప్రార్థింపుము. అతి సామాన్యమైన నీ యీ కోరిక నాతడెంత మాత్రమును వ్యతిరేకింపడు! పిమ్మట కార్యక్రమమును నేను చూచుకొందును. పైగా ఇపుడు కోశలరాజ్యపుసైన్యములలో నధికాంశము సేనాధిపతి నాయకత్వమున పర్వతప్రాంతమునందలి విప్లవకారుల నణచుటకై పెడలెనని నాకు తెలియవచ్చినది. మనవ్యూహము కార్యరూపమున పెట్టుటకిది చక్కని యవకాశము..."

ఆమాట వినగనే మధూలిక కండ్లలో యెర్రని మెరపులు మెరసినవి. చారుణ భావనలచే నామె మనస్తకము విస్తృతమైనది. ఆమె చకితయై మారువల్కలేక పోయినది. "ఏమి మధూలికా! మాటాడవేమి?యనియరుణుడు మరల ప్రశ్నించెను.

"రాజకుమారా; మీరెట్లు చెప్పిన నట్లే చేయుదును' అని మంత్రిముగ్ధవలె బదులుపలికెను.

(నశేషము)

నీగ్రోల ప్రతిపత్తి

[మూడవపేజి తరువాయి]

న్యూయార్క్, మేసచుసెట్స్ రాష్ట్రద్వితీయ ఉన్నత న్యాయస్థానాలలో ఇద్దరు నీగ్రోలను అసోసియేట్ జడ్జీలుగా నియమించారు. శాన్ ఫ్రాన్సిస్కో లోని కాలిఫోర్నియా నగరంలో 1958 మార్చిలో ఒక నీగ్రోను మునిసిపల్ జడ్జిగా నియమించారు.

మారుతున్న పరిస్థితి

అమెరికాలో జాతి సంబంధాలను వివరిస్తూ ఇటీవల వెలువడిన రెండు ప్రకటనలు గమనింప తగినవి.

1944లో "ఒక అమెరికన్ నందిగ్ధత: నీగ్రో సమస్య ఆధునిక ప్రజాస్వామ్యం" అనే ప్రముఖ గ్రంథం రచించిన స్వీడిష్ సాంఘిక శాస్త్రవేత్త గన్నార్ మిర్డాల్ టోకియోలో డిసెంబర్ మాసాంతంలో జరిగిన ఇంటర్యూలో ఇలా వివరించాడు: "ఈ పుస్తకం ప్రచురించిన పిమ్మట, అమెరికాలో మహత్తరమైన మార్పులు కలిగినవి- నీగ్రోల పరిస్థితి పెంపొందింపచేయడంకూడా వాటిలో ఒకటి- పెద్ద పెద్ద ఉద్యోగాల మూలంగా వారు అధికంగా సంపాదించుకొంటున్నారు. నీగ్రో విద్యా సౌకర్యాలు చాలా పెరిగినవి; వోటింగు హక్కులు సుస్థిరంగా పెంపొందుచున్నవి; నీగ్రోల హక్కులకుకూడా మరింత న్యాయంచేకూరుతున్నది.

ప్రముఖ పత్రికలు 'ఎబనీ', 'జెట్' ప్రచురిస్తున్న నీగ్రో జాన్ హెచ్. జాన్సన్ నవంబరులో ఏకాగోలోచేసిన ఒక వార్షిక ప్రసంగంలో ఇట్లాఅన్నారు, "షికాగోలోఉన్నమాఅభిమానులకు అనేకమంది విదేశీయులు అంటే మానా, యుగోస్లావియా,జపాన్, ఇండోనీషియా మొదలైన దేశాలనుంచి ఎన్నోసార్లు వచ్చిపోతూఉంటారు. వచ్చిన ప్రతి వ్యక్తి అమెరికాలో జాతిమత సామరస్యం గురించి ప్రశ్నలు వేస్తూనే ఉంటారు. వారిప్రశ్నలు పరిశీలనాత్మకంగానూ, మనస్ఫూర్తిగా విషయం గ్రహించాలనే ఆసక్తితోకూడివనిగామా ఉంటవి. అనేక పత్రికల శీర్షికలలో ప్రముఖస్థానంపహించిన"లించింగ్" (నరైన న్యాయవిచారణలేకుండా మరణదండన విధించడం) అనేపదం కేవలం మాటమాత

ఆహ్వానము

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో
మెయిన్ గేటుకు ఎదురుగానున్న మా స్టాలుకు దయచేసి
ఆధునాతన నమూనాలలో వివిధ రకముల అందమైన వస్త్రముల
ఎన్నుకొనుటకు మా ఆహ్వానమును అంగీకరించవలసినదిగా కోరుచున్నాం:

1. సైలాన్ జరీ చీరెలు. 2. పార్క్‌స్కిన్స్.
3. క్రాకెడ్స్. 4. పర్టింగులు.

చాలా తక్కువ ధరకు లభించును.
త్వరలో వచ్చి మీకు నచ్చినవి ఎన్నుకోండి.
మిల్లువద్ద లభించు ధరలకే అమ్మకము జరుగును.

పన్నాలాల్ సిల్క్ మిల్స్
ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి-10.
ప్రదర్శనమునకు తూర్పుగేటు యెదుటగల
మా స్టాల్‌ను జ్ఞాపకముంచుకోండి.

(SABA)

చూచుట మరువకండి
ఆబిడ్ రోడ్‌లో మూసా భవనమందు
నేడే గొప్ప వేలం పాట

హైదరాబాద్ నవాబుల భవనములనుండి క్యూరియోస్, పాతకైవారాలు, రాతి విగ్రహములు, కంచు విగ్రహములు, ఒక్కొక్కటి 12 మందికి సరిపోవు 7 ఇంగ్లీషు డిన్నర్ సెట్లు, కట్లరి, గాజుసామాను, ఇ. పి. సామానులు, వర్షియన్ అండ్ ఇంగ్లీషు కార్పెట్లు, విద్యుచ్ఛక్తితో నడుపు టేబిల్ అండ్ పెడస్టల్ ఫ్యానులు, రిఫ్రిజిరేటర్లు, పియానోలు, ఇంకా చాలా రకముల సామానులు, ఇనిగాక డ్రాయింగ్, డైనింగ్, పడకగది, ఆఫీసు గదులకు పనికివచ్చు సామగ్రి.

జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్, మూసాబిల్డింగ్, ఆబిడ్ రోడ్, హైదరాబాద్.

అమ్మకమునకు

(1) బాగా పనిచేయుచున్న వోల్టు మోటార్, టెక్నికల్ అంచనా విలువ: రు. 4,500/-
(2) హైక్లాస్ ఫర్నిచర్ రు. 5,000/-
(3) 1780 చ. గ. విస్తీర్ణము బంగ్లా టెక్నికల్ అంచనా విలువ: రు. 80,000/-

ఆర్డర్లు కోరబడుచున్నవి:
తనిఖీ వేళలు:- ఉ॥ 9-0 గం॥ నుండి 12-0 గం॥
మరియు సా॥ 3-0 గం॥ నుండి 5-30 వరకు.

ఎస్. కేశవయ్యంగార్ - సీతామనోహరి,
అంధ్ర యువతీమండలి యెదుట, అర్కట్‌పురహౌస్తా, హైదరాబాద్-6

అద్భుతమైన 6 వ వారము
Cecil B DeMille's
THE TEN COMMANDMENTS
ది టెన్ కమాండ్‌మెంట్స్
(పంచరంగుల చిత్రము)

PLAZA - ప్లాజా
Secunderabad, సికింద్రాబాద్.
ఫోన్: 6555.
నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-15 గం॥

శివమహాత్తరవార్షం
భాస్కర్ ప్రొడక్షన్స్ వారి
పార్వతీకల్యాణం
సాగర్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥
మరియు మార్కండేయ- వరంగల్.
(Trupix) త మ్రియా విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి
* జయసింహ *
తా॥ అంజలి- యన్. టి. రామారావు- రేలంగి-
వహీదారహమాన్-
మినర్వా టాకీస్ - సికింద్రాబాద్.
(Oima) చ మ్రియా విడుదల.

అద్భుతమైన 6 వ సంయుక్త వారము.
పారిజాత పిక్చర్స్ వారి
* ఫిర్ సుభహ్ హోగి *
తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్,
ముబారక్, లీలాచిట్నిస్, జగదీష్‌సేథి,

రాయల్ & **లిబర్టి**
హైద్రాబాద్. హైద్రాబాద్.
(Trupix) నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
త్రీ ఎస్ కార్పొరేషన్ విడుదల.

కరీంనగరంజిల్లా ఆటల పోటీలు

జగత్యాల, జనవరి 17

కరీంనగరంజిల్లా టోర్నమెంటు జగత్యాల ప్రభుత్వ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నేడు తేదీన మంగళవాద్య, వేదపారాయణ, వందేమాతర గీతముతో ప్రారంభమైనది.

జగత్యాల ప్ర. బ. సా. ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ ముద్దు రామకృష్ణయ్యగారు ఈ క్రింది విషయాలు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పినారు. ఇది చాలా పర్వదినం. పాఠశాల కార్యక్రమంలో ఆటల పోటీలుగూడా అంతర్భాగం. మీరందరు మీమీ క్రీడానైపుణ్యం ప్రదర్శించుటకు ప్రస్తుతం ఇక్కడ జరిగే జిల్లా ఆటల పోటీలలో పాల్గొంటున్నారు. విద్యార్థులందరు శారీరక, మానసిక వికాసమునకై పాటుపడాలి. మన భారతదేశంలో పూర్వకాలంనుండి ఈ రెండింటికి ప్రాధాన్యం ఉన్నది. వేద, పురాణ, భారత, భాగవత ప్రమాణములతో చక్కగా కర్ణానందముగా ఉపన్యసించుచు, శారీరకంగా, మానసికంగా ఆర్థికంగా నైతికంగా అభివృద్ధి చెందాలని చెప్పిరి. ఇంగ్లీషు పేర్లతో మనం పిలిచే అన్నిమాటలు భారతీయులకు చిరపరిచితాలే- కామళ్ళభవం గేం అనియు పాద, పాదున్, పత్, పుత్త, పుత్, పుట్ కపాల-పాల-పోల్-బాల్; ఈ విధముగ పాద కపాలశబ్దములు పరిణామ సిద్ధాంత రీత్యా "పుట్‌బాల్"గా మారినది. ఇటులనే ప్రతిమాటకు సంస్కృత ఆంధ్ర శబ్దములు చెప్పుచు విశదీకరించిరి. పోటీలో పాల్గొనేవారందరు శమ దమాదులు కలిగి యుండాలె- జయాపజయములు లెక్క చేయగూడదు అని చెప్పిరి.

తర్వాత శ్రీ లక్ష్మీనర్సింహారావు వకీలుగారు క్రమశిక్షణతో మీరందరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పుచు ఉపన్యసించిరి- జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సత్యవ్రత్‌గారు జయాపజయాలు లెక్క చేయక కార్యక్రమంలో పాల్గొని ప్రవర్తన ఆదర్శవంతంగా ఉంచుకోవాలని చెప్పినారు.

అధ్యక్షులు శ్రీ సూర్యరావుగారు డి-ఎస్-పి- ఆటస్థలం న్యాయాధికారి యాజ్ఞలకు కట్టుబడి యుండి పరపురం ఆటంకం కలిగించకుండా ఎవరికక్తివారు చూపి క్రమశిక్షణతో ప్రవర్తించాలనియు, ఆరోగ్యము కొరకు. ఉద్యోగం కొరకు శరీర దార్ఢ్యం అవసరమని చెప్పినారు.

కరీంనగరం జిల్లా మొత్తములోని 24 పాఠశాలలనుండి విద్యార్థి, ఉపాధ్యాయ జట్టులు పాల్గొనినవి.

టోర్నమెంట్ సప్తాహంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు, ప్రముఖులు, ప్రజలు పాఠశాల ఆవరణలో గ్రౌండ్‌లో కిక్కిరిసియుండి శాంతముగా ఆటల పోటీలు తిలకించిరి-ప్రతిదినము రాత్రి డ్రామాల పోటీలు జరిగినవి- వ్యాస రచన పోటీలుగూడ జరిగినవి-

ప్రదర్శనశాల ఏర్పాటు కావింపబడినది-వరంగల్ ట్రేనింగ్ కాలేజి వారు తులసి ఆవరణలో ఒక ప్రదర్శనశాల నేర్పరచినారు-శారీరశాస్త్రము చక్కగ బోధపడునట్లు పటములు, విగ్రహములు ప్రదర్శించబడినవి

ఎ-సి-సి- విద్యార్థుల క్రమశిక్షణ, స్వచ్ఛంద సేవకుల సేవ శ్లాఘనీయమైనది- ఎ-సి-సి విద్యార్థులు పాఠశాల ఆవరణలో, కోవలలో నుండి పోలీసులు సైడ్ చూపించినట్లుగానే సైడ్ చూపించుచు శాంతముగా పనులు చేయడముచూచి దిగ్భ్రాంతి చెందిరి-

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు రాత్రింబగళ్ళు ఈ కార్యక్రమం విజయవంతమగుటకు పని చేసియున్నారు-

ఈకార్యక్రమము జగత్యాల చరిత్రలో నూతనస్వరూపము దాల్చినదన వచ్చును-

ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారుచేసిన చిత్రపటములు, కళ్ళపని, అట్టలపని, చారము, నేతపని వస్తువుల ప్రదర్శనగూడ జరిగినది- బహుమతులుగూడ పంచిపెట్టబడినవి-

ఇంటర్వ్యూ:

భారత వ్యవసాయ రంగాభివృద్ధికిగల అవకాశాలు

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ భావాలు

భారతదేశం, అమెరికా రెండూ గొప్పవ్యవసాయిక దేశాలు. ఒక్కపరి మాణం చేతనేగాక, పలురకాలపంటలు పండటం వల్లనూ, అక్కడి వర్షపాతాలనుబట్టి, భూములలో అనేక రకాలు ఉండటంవల్లనుకూడా ఈ రెండూ వ్యావసాయికంగా గొప్పదేశాలు- ఈ విభిన్నత్వంవల్ల అనేక సదవకాశాలు దేశూరటమేగాక చాల సమస్యలు సైతం ఎదురయ్యేమాట నిజం- అమెరికన్లు ఎవరైనా భారతదేశం రాగానే కనపడేది ఇక్కడి వారు వ్యవసాయ సమస్యలు సత్వరంగా పరిష్కరించుకోవలసిన అవసరం- మీ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచుకోటానికి మీ ప్రభుత్వమూ, ప్రజలు ఎంతగా శ్రమిస్తున్నది వారు బాగా తెలుసును- మా వ్యవసాయమంత్రి హెన్సన్ క్రిందటేడు ఇక్కడికి వచ్చినప్పుడు అన్నట్టు మీరు మీ కృషిలో విజయం సాధించాలని మా కోరిక-ఇంటర్వ్యూ జరిపిన ఎస్కిల్డెన్.

ప్రశ్న:- ఇప్పుడు మిమ్ముల్ని కొన్ని ప్రశ్నలు అడిగితెలుసుకో గోరుతున్నానండీ.

భారత ప్రభుత్వంలో ఆహార, వ్యవసాయ శాఖామంత్రిగా మీ అమభవాన్ని బట్టి భారత వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్య లేమిటో దాని పురోభివృద్ధికి ఎటువంటి అవకాశాలు కలవో చెబుతారా?

మంత్రి సమాధానం:- బాలి సంవత్సర ప్రణాళిక కాలంలోనూ, రెండో ప్రణాళిక కాలంలో మొదటి రెండు సంవత్సరాలలోనూ మా వ్యవసాయ ఉత్పత్తులలో 24 శాతం (నూటికి 24 వంతులు లెఖ్ఖను) పెరుగుదల కనపడింది. ఇతర ప్రజాస్వామిక దేశాలలో జరుగుచున్న అభివృద్ధితో పోల్చి చూస్తే ఇది తక్కువ అభివృద్ధేమీ కాదు.

మాభూములు సారవంతమైనవి- వర్షపాతమే మాపట్లచల్లనిచూపు చూస్తుంటుంది. మాకు కావలసినంత ఎండ ఉన్నది- వర్షపాతం దండిగాఉంటుంది వ్యవసాయాభివృద్ధికి అనువయిన పరిస్థితులు సమృద్ధిగా ఉన్నవి. అయినా మాదేశంలో పంట రాలుబడి ప్రపంచములోకెల్లా తక్కువస్థాయిలో ఉంటున్నది. కనుక ప్రతిఎకరా పొలములో మా పంటరాలుబడిని అంటే ఉత్పత్తిని పెంచుకోవడం ఎట్లాగనే ధోరణిలో మా ఆలోచనలు సాగుతుంటవి.

వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికి మాప్రణాళిక లేమిటో అందరికీ తెలుసును. తొలి ప్రణాళిక ప్రారంభ కాలములో వాటిని రూపొందించుకున్నాము. వివరంగా చెప్పాలంటే మావ్యవసాయఉత్పత్తి అభివృద్ధికార్యక్రమాలను --భూ అమరకాన్ని పునర్వ్యవస్థీకరించటం, సాంకేతికాభివృద్ధి, దౌర్వ్యం సమకూర్చటం అని మూడు భాగాలుక్రింద విభజించవచ్చును-

భూమి అమరక పునర్వ్యవస్థీకరణ అంటే భూ సంస్కరణలు, భూస్వామ్యాలను తిరిగి సర్దుబాట్లు చేయటం అని నాభావం.

మా వ్యవసాయ రంగంలో సంతోషము కలిగించే ఒకలక్షణం వ్యవసాయ అభివృద్ధివల్ల మారైతులకుగల ఆసక్తి మా సమాజాభివృద్ధిశాఖా మంత్రిత్వం వారి కృషివలన సమున్నత జీవనము సాగించాలన్న కోరికకు అందరిలోనూ ప్రేరణ కలిగింది. ఇది మాకు ఆశాభావం కలిగిస్తున్నది. యీనాడు ఒక రైతు దగ్గరకువెళ్ళి తనకు ఏమికావాలని అడిగితే మేలురకం విత్తనాలు కావాలని వెంటనే అనేస్తాడు. ఇంకా చాలినంతగా ఎరువులు కావాలంటాడు ఇరిగేషన్ పద్ధతులు అభివృద్ధిచేయించి పెట్టుడని కోరతాడు.

అనతికాలంలోనే మాకుసరిపోయేటంతే కాకుండా ఇంకామిగులుఉండేటంతగా పంటలు ఉత్పత్తిచేయగలమని కోవటానికి ఇది అవకాశమిస్తున్నది ఎకరాపంట రాలుబడిని నూటికినూరు పాళ్ళు హెచ్చించే ప్రణాళిక నొకదానిని రూపొందించడానికి ప్రయత్నిస్తున్నాము.

ప్రశ్న: మీ వ్యవసాయాభివృద్ధి కార్యక్రమంలో ఆహారపంటలుపండించటం గురించే ప్రాధాన్యంగా ఆలోచిస్తున్నారా లేక మీ అవసరాలకు పరిపడినంతగా ఆహార పంటలు పండించుకుంటూ ప్రత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలు పండించటంవిషయంలోకూడ అంతటి ప్రాముఖ్యం ఇస్తారా?

సమాధానం:- చాల మంచిప్రశ్న. మేమూ దీనిని గురించే చాల ఎక్కువగా ఆలోచిస్తున్నాము. ఆహారధాన్యముల ఉత్పత్తికి బాగాప్రాధాన్యమునుయిస్తూ వాణిజ్యపంటల విషయంలో కూడా అంతటిశ్రద్ధచూపాలని మేము భావిస్తున్నాము.

మా వాణిజ్య పంటల అవసరాలు చాలత్వరగా హెచ్చుతున్నవి. మాకు నూలు కావాలి. పంచదార చెరకు కావాలి. నూనెగింజలు కావాలి. పరిశ్రమల అభివృద్ధికి ఇవన్నీ అవసరం.

వాణిజ్యపంట ప్రాథమికఅవసరం. దానివల్ల తయారైన వస్తువుల ఎగుమతి ద్వారానే మా విదేశీ మారక ద్రవ్యంలో 70శాతం దాకావస్తున్నది.

కనుక ఆహార పంటలపట్ల, వాణిజ్య పంటల విషయంలోనూ సమానమైన శ్రద్ధ చూపాలనే దే ఆలోచనగా ఉన్నది. ఉన్న పొలంలోనే హెచ్చుగా ఆహార పంటలూ, వాణిజ్య పంటలూ పండించవలసి ఉన్నది. ఒకదానినొకటి తగ్గించటానికి వీల్లేదు.

ప్రశ్న: మీ దేశమూ, మా దేశమూ (ఇండియా, అమెరికా) కలిసి పి ఎల్. 480 చట్టం క్రింద మూడు విస్తృత కార్యక్రమాలను తలపెట్టినవంగతి, 60 కోట్ల డాలర్లకు పైగా విలువగల వ్యవసాయ వస్తువుల నిమిత్తం ఇవి ఉద్దేశింపబడిన సంగతి మీకు తెలుసును. ఈ సరుకులవల్ల భారతదేశ అభివృద్ధి కృషికి ఎటువంటి ఉపయోగమైనా ఉందంటారా?

సమాధానం: అవి మాకు చాల ఉపయోగం. ఈ పి.ఎల్. 480 క్రింద మా స్థానిక ధనమిచ్చి గోధుమ కొనటానికి వీలు కల్పించటంవల్ల బాలెన్సు ఆఫ్ పేమెంట్ పరిస్థితిని స్థిమిత పరుచుకోటానికి తోడ్పడినవి. ఇదిమొదట ప్రయోజనం. లోటు ఆర్థిక పరిస్థితి, విస్తృతమైన అభివృద్ధి వ్యయమూవల్ల మా ఆహార పదార్థాల అవసరాలు శీఘ్రగతిని పెరుగుతున్నవి.

మీ ఆహార పదార్థాలు లభించినందున మా ఆహార ధరలను స్థిరపరచటానికి వీలైంది. ఈ ఆహార పదార్థాల అమ్మకంవల్ల వచ్చేధనంలో చాలభాగం మా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం మాకు ఋణ మివ్వబడుతున్నది. ఈ ఉపయోగాలన్నిటివల్ల పి.ఎల్. 480 క్రింద అమెరికా నుంచి ఇండియాకు లభించే సరుకులు మాకు మంచివే.

ప్రశ్న: పి.ఎల్. 480 క్రింద గోధుమను ఇండియాకు తీసుకు వచ్చిన తరువాత ఏమి జరుగుతుందండిఅంటే. ఇక్కడ మీరు పెద్ద ఎత్తున పండించే గోధుమతో అమెరికన్ గోధుమని ఎట్లా కలిపి వాడుతారు?

సమాధానం: అమెరికా నుంచి వచ్చిన గోధుమలు నౌకలో నుంచి దింపిన తరువాత కొంత కేంద్ర ప్రభుత్వానికి మరికొంత రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేయబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాలను సౌకదుకాణాలద్వారా అమ్మిస్తుంటవి. ఈ దుకాణాలకు క్రమబద్ధ మైనరించిన ధరలకు గోధుమ లభిస్తుంది.

కొన్ని పెద్దజిల్లాలలో కేంద్ర ప్రభుత్వమే సౌక దుకాణాలద్వారా గోధుమను అమ్మిస్తుంది. మిల్లర్లకు కూడా ప్రభుత్వం గోధుమ అందజేస్తుంది. మిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు దానిని అమ్మవలసి యుంటుంది.

మా వాడకం దారులలో చాల మంది గోధుమలే కొనుక్కొని వాళ్ళు కోరిన రీతి మరబట్టించు కొంటారు. కనుక బయటినుంచి దిగుమతి అయిన గోధుమ పంపిణీ రెండు రూపాలలో జరుగుతుందన్నమాట. కొంత మిల్లర్లు పిండిచేసి వివిధ గోధుమ పదార్థాలు తయారుచేసే నిమిత్తమూ, హెచ్చు భాగం వాడకం దార్లకు సరాసరి సౌకదుకాణాల ద్వారా అమ్మబడుతుంది.

మరొక్క ప్రశ్న అడగవచ్చునా అండీ, మీకు పెద్దమొత్తాలలో గోధుమ దిగుమతిచేసుకోడానికి పి. ఎల్. 480 క్రింద అవకాశం లభించిన కారణంగా, మీ ప్రజలూ, మీ రైతులూ భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులు అధికం చేయటానికి జరిపే కృషి మందగించే పరిస్థితి ఏమయినా ఏర్పడవచ్చునని అనుకుంటున్నారాండీ?

సమాధానం: మాకు అమెరికా నుంచి, ఇంకా ఇతరదేశాలనుంచి పుష్కలంగా ఆహార పదార్థాల దిగుమతికి అవకాశం ఉన్న కారణం చేత మా రైతులు వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి జరిపేకృషి మందగించే ప్రమాదం ఉన్నదని నేననుకోను. నిజానికి ఈనాడు మాకు కావలసినంత లభించటం లేదు. కనుక రైతులు ఎక్కువపండించే కృషిలో మందగించే పరిస్థితి వచ్చే ప్రశ్న లేదు. బయటినుంచి లభించే గోధుమలో కొంత మా అభివృద్ధికికూడా తోడ్పడుతున్నది. కనుక మాఉత్పత్తులను అరికి ఇంకా ప్రోత్సాహపరుస్తున్నది కూడాను.

ప్రశ్న: ఈరోజు మీరి అవకాశం యిచ్చినందుకు చాల కృతజ్ఞుడను. మీ అభివృద్ధికృషి జయప్రదం కావాలని కోరుతున్నామండి.

సమాధానం: ఇప్పుడు మేము కొంచెం గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నాము. అయితే కొత్తపంట వచ్చినంతనే పరిస్థితి కుదుటపడుతుందిలండి. మేము బాగా అవసరంలో ఉన్నప్పుడు అమెరికా మాకు తోడ్పడింది-మీ ప్రజలకు కృతజ్ఞతాపూర్వకమైన నా అభినందనలుఅందజేయండి.

కేరళలో కొబ్బరి నార ఫ్యాక్టరీ

సహకార ప్రాంతీయదికపై స్థాపన

త్రివేండ్రం, జన 17

ఆలప్పీలో కార్మిక సహకార సంస్థ ఒకటి కొబ్బరినార ఫ్యాక్టరీని స్థాపించినది-ఈ సొసైటీ మూలపడి ఉన్న కొబ్బరినార ఫ్యాక్టరీనొకదాంట్లో పలువురికి ఉద్యోగావకాశాల సృష్టించగలిగినది- ఈ ఫ్యాక్టరీకై ప్రభుత్వం నుండి తీసుకొన్న అప్పు నుండి డబ్బు చెల్లించవలసినది- దీని నిర్వహణకుగాను ప్రభుత్వం మరో మొత్తం అప్పుగా మంజూరుచేస్తున్నది- రు-10లక్షలవరకుల మేరకు ఈఫ్యాక్టరీకి అప్పుడే ఎగుమతి ఆర్డర్లు లభించినవట-

నవీనరకముల దుస్తులు

ఉలెన్. సిల్కు. రయన్ స్యూటింగులు మరియు స్పెషల్ గ్వాలియర్ స్యూటింగ్సు

ఉలెన్, సిల్కు మరియు నూలు, కోటు, ప్యాంట్ మరియు బుష్‌షర్టులకు తౌకధరలో నాణ్యమైన కటింగులు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోని
మా స్టాలుకు దయచేయండి.

ఆర్. పెంటోజి ఆర్. పి. వర్మ

పాపులు పత్తర్ గట్టియందు గలవు.

(A.A)

నేటిరాత్రి నేటిరాత్రి
కె. ఎస్. ఫిలిమ్స్
చల్తీకానామ్ గడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా,
అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, సజ్జన్,
ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.

అశోక్ & మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ప్రతిరోజు 3 ఆటలు; 3-15. 6-15. 9-30 గం॥
(Trupix) విజయవిడుదల.

21-1-59 బుధవారం నుండి విడుదల
విజయా వారి
"మాయా బజార్"
(పూర్తి పంచరంగుల చిత్రము) (తెలుగు)
తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు.
ప్యారడైజ్ - సికింద్రాబాద్.
(Trupix)

ప్రేక్షకుల ఆనందపరచు అద్భుత వినోద చిత్రము
వెండితెర నలంకరించ నున్నది.
"వీరసింహ"
[తెలుగు]
తరువరి మార్పు
ప్రభాత్ & చిత్రా
హైద్రాబాదు సికింద్రాబాదు
(రాజశ్రీ విడుదల)
(Cima)

నాణ్యమైన 4 వ సంయుక్త వారము.

లోకం పెనుచీకటైనా, ప్రేమ విషమైనా, విధి వగచాల్సినా పరిణయమాడిన భర్త యొక్క "మాంగల్య బలం" విడిపోయిన హృదయాలను దరికి చేరుస్తుంది.

పతి ధర్మం పతి సేవేయని పతి భక్తిని చూపాలి! యిల్లా వేయింటికి వెలుగని యెల్లప్పుడు తెలియాలి!!

తారాగణం:- సావిత్రి, నాగేశ్వర్రావు, బేబిశశికళ, రేలంగి, సూర్యకాంతం, కన్నాంబ.

ప్యాలెస్ & అజంతా
హైదాబాదు. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: సా॥ 2-30, 6-0, 9-30 గం॥

రామా - వరంగల్.

Trupsx) నవయుగ విడుదల

పసందైన వ 10 సంయుక్త వారము

వినోదముగా కాలక్షేపముచేయుటకు సాటిలేని మేటిచిత్రము.

జయంతీ వారి

* పెళ్లినాటి ప్రమాణాలు *

[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి, యస్. వి. రంగారావు,

దీపక్ మహల్ & ప్యారడైజ్ & రాజరాజేశ్వరి
హైదాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

జనవరి 18 వరకు ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-0 & 9-15 గం॥

(Cima) నవయుగ రిలీజ్.

Edied Printedand Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P

అతనివంక చూడు

అతని ముక్కు దురదపెట్టును లేదా గొంతు జలుబుచేయును.

అతడు ప్రక్కమీద కూర్చుండును లేదా కిటికీవైపు పరుగెత్తును.

అతడు శ్వాస నిర్బంధమును అనుభవిస్తూ ఊపిరికై ఎగరోజును.

అతని శ్వాస పొట్టిది, శీఘ్రమైనది

అతని ఉచ్ఛ్వాస, కఠినము. దీర్ఘము దగ్గునప్పుడు చెమర్చును. అతని పెదవులు పాలిపోయినవి.

అతని ముఖము ఒక చరిత్ర చెప్పును.

అది ఉబ్బసము

మూర్తీభవించిన జాలి మరియు ఆదుర్దా, కన్నీరు చాల అగాధమైనది. దీనిని ఆశ, సంతోషముకలుగునట్లు చేయుము.

నవరత్నకల్ప

సేవించుడు.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ - వైద్య వాచస్పతి

Navaratna Kalpa-Pharmacy
Jullundur City (India)
Grams: NAVARATNA

నవధాన్యధరలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్.
ఉస్మాన్‌గంజ్ హైద్రాబాదు
ఫోన్ 4412.

హైద్రాబాదు, జనవరి 17

.30 శేర్లు. వల్లా ఒక్కంటికి

బొడ్డుబియ్యం	51-0-0 52-0-0
నెంబర్లు కొ॥	58-0-0 54-10-0
సాంబర్లు పా॥	68-0-0 67-0-0
కొత్తసాంబార్లు	54-4-0 58-0-0
వీరలోల్ కొత్తసాం॥	56-0-0 58-0-0
మాకలు	82-0-0 86-0-0
వరంగల్ సాం॥ పా	69-0-0 72-12-0
కందులుపెద్దవి కొ॥	66-0-0 67-8-0
కందులుచిన్నవి కొ॥	64-8-0 65-8-0
మినుములు	58-0-0 57-0-0
సెనగలు కొ॥	68-0-0 69-0-0
బెల్లం	86-0-0 44-0-0
పెసర్లు కొ॥	59-0-0 65-0-0
తెల్లజొన్నలు	40-0-0 43-0-0
పచ్చజొన్నలు	88-0-0 84-0-0
మిరపకాయలు	90-0-0 180-0-0
పసుపు	54-0-0 60-0-0
వుల్లిగడ్డ కొ॥	16-0-0 28-0-0
చింతపండు కొ॥	60-0-0 87-0-0
నల్లవులవలు	82-0-0 88-5-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
వద్దలు	42-0-0 44-0-0
బోధన్ చక్కెర (వం॥ 18)	108-8-0
పెద్ద కందివప్పు	94-0-0 96-0-0
చిన్న కందివప్పు	89-0-0 90-0-0
సెనగపప్పు	85-0-0
పెసరపప్పు	85-0-0 88-0-0
మినుపపప్పు	72-0-0 74-0-0
లంకపిండి	74-0-0 75--0
అముదాలు	60-18-0
ఇలాచికాయ చి॥	53-0-0 54-0-0
యెర్రనువ్వులు	88-0-0 90-0-0
యెర్రబొబ్బర్లు	

12 శేర్ల

అల్లం	3-14-0 4-0-0
యెల్లిగడ్డ	12-0-0 15-0-0
పల్కునూనె	16-2-0 16-1-0
అలుగడ్డలు	3-14-0 4-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకో వచ్చును.

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

సోమవారం, జనవరి 19

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మంచాల జగన్నాథ రావు:వీణ, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మహిళా సమాజము, 1-00 కార్మికుల కార్యక్రమం(విజయవాడ నుండి కిలే), 1-30 డి- సరోజ, 1-50 తె-వా, 2-00 తె-ఎం- డొమింగో:వయొలిన్, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 తె-ఎమ్-డొమింగో:వయొలిన్, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండికిలే) 3-30 విశా మసంగీతం, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 రూపకము (ఉర్దూ), 7-30 "విశ్వవిద్యాలయాలకు" ప్రసంగము దేవులపల్లి కృష్ణ శాస్త్రి, 7-45 వసంతసేన నాటిక (విజయవాడనుండి కిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 మంచాల జగన్నాథరావు:వీణ, [ఎ-కి], 9-45 బంగారుబొమ్మ రూపకము [విజయవాడనుండి కిలే], 1-30 వాతావరణసూచన; ప్రసారసమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదాబాద్ ఎ వలె, 2-10 లలిత్ సంగీత్ [కి], 2-20 డి-సరోజ, 2-50 హైదాబాద్ ఎ వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదాబాద్ ఎ వలె 9-15 లలిత్ సంగీత్ (ఎ-కి), 9-30 హైదాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 మంచాల జగన్నాథ శాస్త్రి:వీణ [హైదాబాద్ నుండి కిలే], 7.45 సంగీతశిక్షణ (హైదరాబాద్ నుండి కిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి

మ॥ 12-30 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి కిలే), 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 ఎం-ఎల్- వసంతకుమారి (కి), 1-40 లలిత సంగీతం (కి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 3-30 శ్యామా శాస్త్రి కృతులు, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 "విశ్వ విద్యాలయాలకు" (హైదరాబాద్ నుండి కిలే), 7-45 వసంతసేన నాటిక. 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో ప్రసంగం 9-30 ఆకాశవాణి రికార్డులు, 9-45 "బంగారు బొమ్మ", 10-30 వాతావరణ సూచన; ప్రసారసమాప్తి.

వెండి, బంగారు ధరలు

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం-4890

హైద్రాబాదు, జనవరి 17

బంగారం	115-6-0
ఆశోక్ ఛీపులు	115-12-0
సవరను	78-8-0
వెండి 100 తు.	198-8-0
చిల్లర తు 1 కి	1-15-6

హామర్స్ ఐస్క్రీమ్

మధురమైనవి - రమ్యమైనవి - ఆరోగ్యకరమైనవి - పుష్టికరమైనవి,

హామర్స్ ఐస్ క్రీమ్స్

భారతదేశములో ఈ కాలపు కొత్త ఐస్ క్రీమ్ తయారు చేయుటలో 30 సం॥ పైగా అనుభవముగల వారిచే తయారు చేయబడు జంటనగరములలో మేలైన ఐస్ క్రీమ్‌ను కొనండి.

హామర్స్ ఐస్ క్రీమ్స్

ఐస్ క్రీమ్ బార్ - అజంతా గేట్

బయటి భాగమున

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

(Kamal)

నగరంలో కుటుంబ నియంత్రణ వారోత్సవం

జనవరి 19 నుండి 25 వరకు

హైద్రాబాద్, జనవరి 17

జనవరి 19 వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు కుటుంబ నియంత్రణ వారోత్సవాలకు జూబిలీహాలులో గవర్నర్ శ్రీ సచార్ ప్రారంభోత్సవం చేస్తారు. ఆ సందర్భంలో జనవరి 23 వ తేదీ సాయింత్రం 5-30 గంటలకు భారత వైద్యసంఘ హాలులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి అధ్యక్షతలో గోష్ఠి జరుగుతుంది. 25వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు జరిగే ముగింపు సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి నీలం నాగరత్నమ్మ బహుమతి ప్రదానం గావిస్తారు.

డీసల్ కారు ఢీకొని ఒకని దుర్మరణం

హైద్రాబాద్, జనవరి 17

ఎవరో తెలియని ఒకవ్యక్తిని వరంగల్ వెడుతున్న డీసల్ కారు నేటి మధ్యాహ్నం కైరతాబాద్ వద్ద డీకొన్నది. ఆ గాయాలకు అతడు ఆసుపత్రిలో మరణించాడు.

రైల్వే లైనుపై అతడు నడుస్తుండగా యీ ప్రమాదం జరిగింది.

కావలెను

మచ్చాసులో ప్రఖ్యాతిగాంచిన వర్క్‌షాపులో అనుభవజ్ఞులైన టూల్-రూమ్ అసిస్టెంటు కావలెను. టూల్స్ చేయుట మరియు గ్రైండింగ్‌లో నిపుణులై వుండవలెను యోగ్యతలబట్టి లేక అనుభవమునుబట్టి వేతనము యివ్వబడును.

పూర్తి వివరములతో దరఖాస్తులు పంపండి:

పోస్టు బాక్స్ నెం. 144.
L.S.P. హైద్రాబాద్.

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకపు నోటీసు

1890 సం॥ భారతీయ రైల్వేల చట్టం IX యొక్క 55 & 56 సెక్షను నిబంధనలప్రకారము పుస్తకములలో నమోదు చేయబడక అదనముగా ఉన్నటువంటి సామానులు మరియు పార్సెళ్ళు అనగా గాజువస్తువులు, ఇత్తడిసామానులు మరియు ఇతరవస్తువులు ఈ దిగువ తెలుపబడిన ప్రదేశములలో వేలం వేయబడును.

(1) గుడ్సుషెడ్, సికింద్రాబాద్:- 8-2-1959 (ఆదివారము) ఉ॥ 10-00 గంటలకు.

(2) అన్‌కనెక్‌టెడ్ గుడ్సు అండ్ పార్సిల్స్ ఆఫీసు, సికింద్రాబాద్:- 15-2-1959 (ఆదివారము) ఉ॥ 10-00 గంటలకు.

డబ్బు చెల్లించుపరతులు:

వేలంప్రదేశమున నగదుచెల్లించవలెను. సరియైన మొత్తము చెల్లించవలెను. ఎక్కువ విలువగల నోట్లు అంగీకరింపబడవు.

వేలంలో ఉంచబడిన సామానుల వర్ణన, నాణెము, పరిమాణములు సరియైనవని నిర్ణయించుటకు రైల్వే పాలకవర్గంవారు ఎట్టి బాధ్యతవహించరు. మరియు వేలంలో ఉంచబడిన వస్తువులను వేలం వేయకుండా నిలిపివేయుటకు పూర్తి హక్కుగలిగి యున్నారు.

వేలంకొరకు ఉంచబడిన వస్తువుల వివరముల కరపత్రములు ఈ దిగువ స్థలములనుండి పొందగలరు.

(1) క్లర్క్ ఇన్‌చార్జి, అన్‌కనెక్‌టెడ్ గుడ్సు & పార్సిల్ ఆఫీసు, సికింద్రాబాద్.

(2) హెడ్‌పార్సిల్ క్లర్క్, సికింద్రాబాద్.

(3) గుడ్సు ఇన్ స్పెక్టర్, సికింద్రాబాద్.

(4) చీఫ్‌గుడ్స్‌క్లర్క్, హైదరాబాద్.

(5) క్లర్క్- ఇన్-చార్జి, హైదరాబాద్ సి. టి. బుకింగ్ ఆఫీసు, మదీనాబిల్డింగ్, హైద్రాబాద్

(6) స్టేషనుమాస్టర్లు (ఎ) హైదరాబాద్ (బి) కాచిగూడ (సి) బొల్లారం.

ఈ సందర్భములో పూర్తి వివరములు క్లెయిమ్స్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, మెట్టుగూడ, సికింద్రాబాద్ వారినుండి కూడ పొందవచ్చును.

సామానులు 1959 సం॥ ఫిబ్రవరి 7, 14 వ తేదీలలో ఉ॥ 11-00 గం॥ నుండి సా॥ 5-00 వరకు పైన చెప్పబడిన ప్రదేశములలో తనిఖీ చేయవచ్చును.

యస్. మెహిదీఅలి
సికింద్రాబాద్ 18-1-1959. } క్లెయిమ్స్ సూపరింటెండెంట్.

హైదాబాద్‌లో ఉద్యోగినుల వసతిగృహం

సహాయార్థం ఎగ్జిబిషన్ థియేటర్‌లో "చిత్రాంగి" నాటక ప్రదర్శనం

హైద్రాబాద్, జనవరి 17

హైద్రాబాద్‌లో ఉద్యోగినులకు వసతి గృహాన్ని నిర్మించ సంకల్పించిన ఆంధ్ర యువతీ మండలివారు వసతి గృహ సహాయార్థం ఎగ్జిబిషన్ థియేటర్‌లో నేటి సాయింత్రం తెనాలి శ్రీ రామవిలాస్ సభవారి 'చిత్రాంగి' నాటక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అధ్యక్షత వహించారు. శ్రీమతి లలితా సచార్, మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ కార్యదర్శులు, శాసన సభ్యులు, శాసన సభ్యురాండ్రు తదితర అధికార అనధికార ప్రముఖులు చాలమంది హాజరైనారు.

కాంగ్రెసులోని తిరుగుబాటుదార్ల నాయకుడుడా॥ చెన్నారెడ్డి అధ్యక్షుడుగాగల ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం యీ థియేటర్‌లో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలకు యింతవరకూ ఎన్నడూ రానంతమంది నేటి నాటక ప్రదర్శనానికి వచ్చారు. ఎగ్జిబిషన్ థియేటర్ పూర్తిగా నిండిపోయింది.

ప్రముఖ నటీనటులు పాల్గొన్న "చిత్రాంగి" నాటకం ప్రేక్షకులను బాగా ఆకర్షించినది. ఇలాంటి నాటకాలను మరికొన్నిటిని ఏర్పాటుచేస్తే ఉద్యోగినుల వసతి గృహాన్ని నిర్మించడానికి కావలసిన డబ్బు వస్తుందని చెప్పవచ్చు. విరాళం అడగడంకంటె నాటకానికి టికేట్ కొనుమని ఎవరినైనా అడగడం యువతీ మండలి నిర్వాహకులకు తేలిక కూడ. శ్రీమతులు చోడగం అమ్మన్న రాజా, ఎల్లా ప్రగడ సీతాకుమారి, (ఎం.ఎల్.ఏ.లు) ఎ. శ్యామలాదేవి ప్రభృతులు చాలమందిచే టికెట్లు కొనిపించడానికి, యీ నాటకం జయప్రదం కావడానికి చాలకృషిచేశారు.

ఆదాయం పన్నుచట్టం సవరణఆర్డినెన్సు

రాష్ట్రపతి విధింపు

న్యూఢిల్లీ, జనవరి 17

భారత ఆదాయం పన్ను చట్టం 1922 ను సవరిస్తూ రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్స్‌ను జారీ చేశారు.

కొన్ని హైకోర్టులు, సుప్రీంకోర్టు తీర్పుల ఫలితంగా తలెత్తిన కొన్ని యిబ్బందుల్ని తొలగించే నిమిత్తంఉదే శించబడిన దీనిని భారత ఆదాయం పన్ను (సవరణ) ఆర్డినెన్సు 1959 అంటారు.

తొలి రోదసీ యాత్రిక సంతతి

మాస్కో, జనవరి 17

సోవియట్ రాకెట్లతో అంతరిక్షానికి అనేకసార్లు వెళ్ళిన ఆల్బినా అనే కుక్క పిల్లలు పెట్టింది; అది యిప్పుడు ఆరోగ్యంగా వుంది. 62 మైళ్లకు పైగా ఎత్తుకు అనేకసార్లు వెళ్ళినప్పటికి యీ జంతువు ఆరోగ్యానికేమీ భంగం కలుగలేదు, అది యిప్పుడు తల్లి కూడా అయింది ఆల్బినా, దానిమూడు పిల్లల కుటుంబం ఛాయాచిత్రం "బగోనెక్" పత్రికలో ప్రచురించబడింది. పిల్లలు చురుగ్గా ఆరోగ్యంగా వున్నాయి.

(-టాస్)

శ్రీ గవర్నర్ గారికి ఇల్లెందు తాలూకా కాంగ్రెసుఅధ్యక్షుల మెమోరాండం

ఇల్లెందు, జనవరి 17

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గారికి ఖమ్మంజిల్లా పర్యటనలో కొమ్ముగూడెం గ్రామాన ఇల్లెందుతాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దమ్మిలాల్ గారు ఒక మెమోరాండాన్ని సమర్పించారు. అందు లంబాడీ, కోయ, హరిజనుల స్థితిగతులు సవివరముగా విన్నవించుకొంటూ వీరలకు పౌర హక్కులు, దుకాణాలు ఏర్పాటుచేయించాలని, ప్రభుత్వ పక్షముగా నివాస గృహములు వీరలకుకట్టించి యివ్వాలని పైలంబాడీ కోయ హరిజనులకుగాను గవర్నమెంటు రెవిన్యూ మున్నగు వ్యవహారాలు ప్రభుత్వ కార్యాలయములలో ఉచితముగా చేయించుటకు గవర్నమెంటు వకీలును తాలూకాకు ఒకరిని నియమించాలని ఉచితముగా భోజన వసతులతో విద్య చెప్పించబడాలని కోరినారు.

శ్రీ గవర్నర్ గారికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దమ్మిలాల్ గారు ఖాదీ మాలనువేసి స్వాగతం చెప్పారు.

ఆ గ్రామంలో లంబాడీ స్త్రీలు డ్యాన్సులను తిలకించారు. శ్రీ గవర్నర్ గారు చాలా సంతోషించి రూ- 100లు బహుమతి యిచ్చారు. శ్రీమతి వర్గొండ్‌కర్ గారు కూడా 50/లు యిచ్చారు. ఈపై మొత్తండబ్బు తహసిల్దార్ శ్రీ వి. ఆర్. నరసింహారావు, దమ్మిలాల్ గార్లు స్వయముగా లంబాడీలకు పంచిపెట్టారు.

అఖిలభారత బెల్లము అండ్ చక్కెర వారము

1959 సం॥ జనవరి 18 నుండి 24 వరకు

ఎక్కువ బెల్లమును వాడండి.

* బెల్లపుగడ్డ ఎక్కువ పుష్టికరమైనది.
* దీనిలో కొవ్వు, కాల్సియమ్ అండ్ ఫాస్‌ఫరస్, ఇనుమువలె బలము నిచ్చులోహములు, కాగి, ఇమిడియున్నవి. ఇవి గాక సుక్రోస్ అండ్ గ్లూకోస్ కూడ ఇందులోఉన్నవి.
* ఇది చవక మరియు బలిష్టమైన ఆహారము

ఆంధ్రప్రదేశములో ఈ క్రింది స్థలములయందు ఈ వారము యథావిధిగానుత్సవించబడును.

అనకాపల్లి	చిత్తూర్
చోడవరం	నిజామాబాద్
రామచంద్రాపురం	కామారెడ్డి
హిందూపూర్	జహీరాబాద్
	బాన్సువాడ.

ఆంధ్రప్రదేశములో ప్రతి సంవత్సరము 15 కోట్ల రూపాయల విలువగల 4.9 టన్నుల బెల్లం ఉత్పత్తి అగుచున్నది.

అభివృద్ధిచెందిన సాంకేతికవిద్యలు, ఫలకరమైన కర్మాగారాలు, వాసికెక్కిన బానలు, నిర్ణయింపబడిన పరిమాణములుగల కొనిమిలు మరియు పరిమైన రసపు శుద్ధిపరికరములు మొదలగు పనిముట్లను ఉపయోగించి ఆరోగ్యకరమైన పద్ధతులలో శ్రేష్ఠమైన బెల్లమును తయారుచేయుటకు రైతులకు తగిన ఆర్థిక, సాంకేతిక సహాయము ఇవ్వబడుచున్నది.

వివరములకు సంప్రదించండి.

ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు
హైదరాబాద్- (ఆం. ప్ర.).

టెండరునోటీసు

ఈ దిగువ నుదహరించిన వస్తువులు 1959 ఏప్రియల్ 1 వ తేదీ నుంచి 1960 మార్చి నెలాఖరు వరకు సప్లయిచేయుటకు, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అండ్ సెంట్రల్ లేబరేటరీ, నారాయణగూడా, హైద్రాబాదు, డైరెక్టరువారిచే 1959 ఫిబ్రవరి 1 వ తేదీలోగా సీలువేసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి.

వస్తువులన్నియు బజారుధరల ననుసరించి మార్పులు చేయక, నిర్ణీత ధరతో లేబరేటరీ ఆవరణలోనికి సప్లయిచేయవలెను.

సప్లయిచేయవలసిన వస్తువులు:-

[ఎ] లేబరేటరీ జంతువులు: [ఆవులు, గేదె దూడలు, ఆడకుందేళ్ళు, గొర్రెలు, కోళ్ళు, గినియా పందులు తెల్ల చుంచులు, ఎలుకలు].

[బి] ఆహారము: [లేబరేటరీలోని జంతువులకు ఆహారము] (1) లూసన్ ఆకులు, పచ్చగడ్డి, ఎండుగడ్డి. (2) మినుములు, పత్తి గింజలు, ఊక, చూనీ, జొన్నలు, గోధుమపిండి.

[సి] వంటచెరకు: [రైలుబొగ్గు, కిరసనాయిలు, కర్పెలు.].

[డి] లేబరేటరీలోనికి: [గుర్రాలు, ఎముకలులేని మాంసము, గొర్రె మాంసము, ఎద్దుగుండె, పసురొబ్బె, పాలు, పాంక్రియాసీస్.]

వివరములతో కూడిన టెండరు ఫారములు రూ. 2/-లు చెల్లించి పొందవచ్చును.

[సం.] డా॥ వై. యస్. నారాయణరావు
డైరెక్టరు.